# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 5, అక్టోబర్ 2023 16 పేజీలు


## కారెక్కిన కార్పొరేటర్లు



2లో...

కాంగ్రెస్ నుంచి ఒకరు, బిజెపి నుంచి ఇద్దరు బిఆర్ఎస్‌లో చేరిక

రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ సమక్షంలో చేరిన కార్పొరేటర్లు

# వేడెక్కిన రాజకీయం

2 లో..



అభ్యర్థుల ఎంపికలలో తలమునకులైన రాజకీయ పార్టీలు

ఎన్నికల కసరత్తులో అధికారులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికలో త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 10వ తేదీ లోపల రానున్నదని వస్తున్న వార్తల కారణంగా తెలంగాణ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రాజకీయ పార్టీలను అభ్యర్థుల ఎంపికలో తల మునకులై ఉన్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే 115 మంది అభ్యర్థులను ప్రకటించి ముందుంజలో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తూ మొదటి జాబితా ప్రకటించడానికి సిద్ధమైంది. బీజేపీ పార్టీ పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఎంపికపై దృష్టి సారించింది.



## బీఆర్ఎస్ పార్టీ ఏ క్షణమైనా

# చీలే ప్రమాదం ఉంది

- 15 రోజులుగా కేసీఆర్ కనబడుట లేదు - ట్విట్టర్ టిల్లుపై అనుమానమొస్తుంది
- ఆస్తులపై బహిరంగ ప్రకటన చేసే దమ్ముందా
- హిందువులంటే బీఆర్ఎస్‌కు అంత చులకనెందుకు
- బీజేపీ లేకపోతే కరీంనగర్‌ను ఎంఐఎం కబ్జా చేసి అరాచకాలు చేసే ప్రమాదం ఉంది
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్

2 లో..

కరీంనగర్ ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ ఏ క్షణమైనా నిట్టనిలువునా చీలే ప్రమాదముందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు. విషయాన్ని ప్రధాని మోడీ బయటపెట్టడంతో ఆ కుటుంబంలో చిచ్చు రగిలిందని చెప్పారు.


## తుది ఓటరు జాబితా విడుదల

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

2వ పేజీలో...



2లో...

## ఎన్నికలప్పుడే కనిపించే బీజేపీ కాంగ్రెస్ నాయకుల పట్ల జాగ్రత్త

మన సంపదను మళ్ళీ దోచుకునేందుకు ఆంధ్ర నాయకులు ముసుగులు వేసుకుని వస్తున్నారు

అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించండి

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ ప్రభాతవార్త: ఎన్నికలప్పుడే కనిపించే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆ తరావ్త కనిపించకుండా పోతారని, కనిపించచకుండా పోయే నాయకులు కావాలా, నిత్యం ప్రజల్లో ఉండి అభివృద్ధి చేసే నాయకులు కావాలా ఆలోచించుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఏ క్షణమైనా చీలే ప్రమాదం ఉంది



మొదటి పేజీ తరువాయి..

తన సద్దకుడి కొడుకును కేసీఆర్ తన ఇంటికి కూడా రానీయడం లేదన్నారు. బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలపై ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో చర్చ జరుగుతోందని, ట్విట్టర్ టిల్లు నాయకత్వంలో ఎన్నికల్లోకి వెళితే, డిపాజిట్లు కూడా రావనే భయం పట్టుకుందన్నారు. ప్రధానమంత్రి రెండ్రోజుల పర్యటనలో భాగంగా తెలంగాణ అభివృద్ధి కోసం రూ.20వేల కోట్లకుపైగా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు 9 ఏళ్లలో తెలంగాణ కోసం రూ.9లక్షల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. యావత్ ప్రపంచం మోదీ పట్ల సానుకూలతతో ఉందని, ప్రపంచంలో ఎక్కడికి పోయిన భారతీయులు తలెత్తుకునే పరిస్థితి వచ్చిందని, ప్రజల్లో మోదీకి పెద్ద ఎత్తున వస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారన్నారు. ప్రధాని గౌరవాన్ని తగ్గించేలా చిల్లరగా మాట్లాడుతున్నారు అని అన్నారు. అసభ్యంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ పట్ల మోదీ విషం చిమ్ముతున్నారని బీఆర్ఎస్ నేతలు చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ముఖ్యంగా ట్విట్టర్ టిల్లు నిలువెల్లా విషం నింపుకున్నాడని, మోదీపై విషం చిమ్ముతున్నాడని, తెలంగాణలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తే కూడా విషం చిమ్మడం అవుతుందా అని ప్రశ్నించారు. కేసీఆర్ భాగోతాన్ని మోదీ బట్టబయలు చేయడంతో బీఆర్ఎస్‌లో గుబులు పట్టుకుందని, సీఎం కుటుంబంలో చిచ్చు రేగిందని, సద్దకుడి కొడుకు సంతోష్‌రావును కేసీఆర్ దగ్గరికి రానీయడం లేదని, ట్విట్టర్ టిల్లు టీవీలు పగలకొడుతున్నడని అన్నారు. ట్విట్టర్ టిల్లును సీఎం చేయాలనే విషయం బయట పడటంతో బీఆర్ఎస్ నేతలు భరించలేరని, ఎందుకంటే ట్విట్టర్ టిల్లు భాషను చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారనే విషయం అర్థమైందని అన్నారు. ట్విట్టర్ టిల్లు నాయకత్వంలో ఎన్నికల్లోకి వెళితే ప్రజలు ఓడిస్తారనే భయం బీఆర్ఎస్ నేతలకు పట్టుకుందని, రాజకీయ భవిష్యత్ గురించి చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడైనా నిట్టనిలువునా చీలే ప్రమాదం ఉందని, బీఆర్ఎస్ నేతలు చాలా మంది బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. మోదీని తిట్టాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు ట్విట్టర్ టిల్లు చెబుతున్నడాని, మేం తిట్టడం మొదలు పెడితే బయటకు కూడా రాలేరని అన్నారు. కేసీఆర్ సీఎం కాకముందు ఆ కుటుంబం ఆస్తి ఎంత అని, సీఎం అయ్యాక ఎన్ని రెట్లు పెరిగాయో బహిరంగంగా వెల్లడించే దమ్ముందా అని, బీజేపీని దెబ్బతీయడానికి ఇతర రాష్ట్రాల్లో వేల కోట్లు పెట్టుబడులు పెట్టే స్థాయికి కేసీఆర్ వచ్చిండాని, జాతీయ స్థాయి సీనియర్ పాత్రికేయుడు కూడా ఈ విషయాన్ని వెల్లడించిన మాట వాస్తవం కాదా అని, దీనిపై చర్చించే దమ్ముందా అని సవాల్ విసిరారు. కేసీఆర్ 15 రోజులు నుండి బయటకు రావడం లేదని, నాకు అనుమానం వస్తోందని, కేటీఆర్ ఏమైనా చేసిండా అని, కేసీఆర్‌ను ఏమైనా ఇబ్బంది పెడుతున్నాడా అనే డౌటొస్తుందని, దయచేసి కేసీఆర్‌ను బయటకు తీసుకొచ్చి ప్రెస్ తోనైనా మాట్లాడించాలని, తద్వారా మాకు కన్పించేలా చేయాలని కల్వకుంట్ల కుటుంబాన్ని కోరారు. పొరపాటున మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణను పూర్తిగా లూటీ చస్తారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హిందువుల పట్ల చులకన భావం అని, కరీంనగర్‌లో మసీదుకు 8 ఎకరాలు కేటాయించి, మందిరానికి 5 ఎకరాలే ఎట్లా కేటాయిస్తారని, కరీంనగర్‌లోని మసీదుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులిస్తున్న ప్రభుత్వం, శిథిలావస్థలో ఉన్న దేవాలయాలకు ఎందుకు నిధులు కేటాయించడం లేదని, దూపదీప నైవేద్యాలకు పైసలేందుకు ఇవ్వడం లేదని, మసీదుకు నిధులివ్వడంలో మాకు అభ్యంతరం లేదని, కానీ దేవాలయాలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వాస్తవాలు మాట్లాడితే చేతగాని ఎంఐఎం, బీఆర్ఎస్ నేతలు మా ఇంటిపైకి, ఆఫీస్‌పైకి దాడి చేయించడానికి వస్తున్నారని, మేం భయపడేటోళ్లమని కాదని, బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేసి గెలవలేక ఎంఐఎంకు డబ్బులిచ్చి వాళ్ళతో కలిసి కుట్రలు చేస్తున్నారని, మీరు రెచ్చిపోతే ఊరుకునే పార్టీ బీజేపీ కాదని, కరీంనగర్‌లో బీజేపీ లేకపోతే, బీఆర్ఎస్ సపోర్ట్‌తో ఎంఐఎం కరీంనగర్ మొత్తాన్ని కబ్జా చేసి అరాచకాలకు పాల్పడే ప్రమాదముందని, ప్రజలంతా ఆలోచించాలని కోరారు.

# తుది ఓటరు జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి..



పెద్దపల్లి జిల్లాలో మంథని, రామగుండం, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో తుది ఓటరు జాబితా విడుదల చేశామని, జిల్లా వ్యాప్తంగా 3,45,289 మంది పురుషులు, 3,48,729 మంది మహిళలు, 54 మంది ఇతర జెండర్, మొత్తం 6,94,612 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో 1,23,768 మంది పురుషులు, 1,25,555 మంది మహిళలు, 9 ఇతర జెండర్, మొత్తం 2,49,332 మంది ఓటర్లు ఉన్నారని, అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలో 1,08,233 మంది పురుషులు, 1,06,716 మంది మహిళలు, 25 ఇతర జెండర్‌లు మొత్తం 2,14,974 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. మంథని నియోజక వర్గ పరిధిలో 1,13,828 మంది పురుషులు, 1,16,458 మంది మహిళలు, 20 ఇతర జెండర్ మొత్తం 2,30,306 మంది ఓటర్లు తుది జాబితాలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు.

# కారెక్కిన కార్పొరేటర్లు



మొదటి పేజీ తరువాయి..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్‌లోని కాంగ్రెస్, బిజెపిలకు చెందిన ముగ్గురు కార్పొరేటర్లు కారెక్కారు. కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్, బిజెపికి చెందిన 16వ డివిజన్ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, 40వ డివిజన్‌కు చెందిన మరో బిజెపి కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటికే బిజెపి నుంచి కార్మిక నేత కౌశిక హరి, ఆయన సతీమణి కౌశిక లతతోపాటు ఆయన అనుచర వర్గం ఇటీవల గోదావరిఖనిలో జరిగిన రామగుండం దశాబ్ది ప్రగతి సభ సందర్భంగా మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా, తాజాగా కాంగ్రెస్‌కు చెందిన ఒకరు, బిజెపికి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు గులాబీ గూటికి చేరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ సమక్షంలో వీరు ముగ్గురు కార్పొరేటర్లు బిఆర్ఎస్‌లో చేరగా, వారికి మంత్రి కెటిఆర్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రాష్ట్రంలో ఎదురులేని రాజకీయ శక్తిగా బిఆర్ఎస్ అవతరించి, అదే తరహాలో రామగుండంలో రోజు రోజుకు బిఆర్ఎస్ మరింత బలపడుతుందని, ఇక రానున్న ఎన్నికల్లో రామగుండంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు.

# ఎన్నికలప్పుడే కనిపించే బీజేపీ కాంగ్రెస్ నాయకుల పట్ల జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి..

నగరంలో 133 కోట్ల సిఎం హామీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నగర మేయర్ సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ బుధవారం శంకుస్థాపన చేశారు. మొదట 20వ డివిజన్‌లో పర్యటించిన మంత్రి గంగుల ఇక్కడ రూ.4కోట్లతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైనేజీ, పైప్‌లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ తుల రాజేశ్వరి బాలయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడే నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపుతో పాటు, బస్తీ దవఖానను ప్రారంభించారు. ఆ తర్వాత ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అక్కడి నుండి 56వ డివిజన్ చేరుకున్న మంత్రి గంగుల, స్థానిక కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావుతో కలిసి సుమార్ 2 కోట్ల 60లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైనేజీ, పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు చేపట్టి, యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్కడి నుండి 34వ డివిజన్ గోదాంగడ్డకు చేరుకున్న మంత్రి గంగుల, ఇక్కడ 34, 35 డివిజన్లలో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైనేజీ, పైప్ లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్లు షకీర అంజుమ్ బర్కత్ అలీ, చాడగొండ బుచ్చిరెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎక్కడెక్కడ సిసి రోడ్లు నిర్మిస్తున్నారు. డ్రైనేజీల నిర్మాణం ఎక్కడ చేపడుతున్నారంటూ ఆరా తీసి, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆరేపల్లి గ్రామం మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఆరేపల్లి అభివృద్ధి కోసం ఎన్ని కోట్లైనా వెచ్చించేందుకు నేనే సిద్ధంగా ఉన్నానన్న మంత్రి గంగుల అభివృద్ధి చెందుతున్న ఆరెపల్లిని చూస్తే గర్వంగా



ఉందన్నారు. కరీంనగర్ గడ్డపై ఒకసారి గెలిచిన వారు వరుసగా రెండోసారి గెలిచిన చరిత్ర లేదని, నాకు హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన మీకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. నేను మీ బిడ్డగా నేను నిత్యం ప్రజల్లో ఉంటూ ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ టికెట్ కావాలని దొంగలు, రౌడీలు, దరఖాస్తు చేసుకున్నారని, వారిపై రౌడీ నమ్మి గెలిపిస్తే మన భూములను కబ్జా చేస్తారనే ఆందోళన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో మత ఘర్షణలు లేక శాంతిభద్రతలు బేషుగ్గా ఉన్నాయని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికో సీఎం మారే పార్టీ కావాలా, 5 సంవత్సరాలు ఒకే సీఎం ఉండి అభివృద్ధి చేసే పార్టీ కావాలా ఆలోచించుకోవాలన్నారు.

# వేడెక్కిన రాజకీయం

మొదటి పేజీ తరువాయి

గెలిచే సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రకటించనున్నదని ఆ పాతఃర్ట నాయకులు పేర్కొంటున్నారు. అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పటికే వారు వారి నియోజకవర్గం ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ములుగు జిల్లాలో సమ్మక్క, సారమ్మ పేరు మీద రూ.900ల కోట్లతో ఆదివాసీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వస్తామని ధీమాతో జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీముల గురించి ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి ముఖ్యమంత్రి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని, ఇక ఈ సారి కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని ఆ పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభలో ఇచ్చిన హామీలతో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఏర్పడింది. మరో నాలుగు బహిరంగ సభలు ఉత్తర దక్షిణ తెలంగాణ జిల్లాలో ప్రధానమంత్రి సభలు ఏర్పాటు చేసినట్లు అయితే తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ నాయకులు భరోసా వ్యక్తం చేస్తున్నారు. ఇక అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకత్వం ముచ్చటగా మూడవసారి అధికారంలోకి వస్తామని చెప్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి వస్తామని ఆశతో ఉన్నారని, తెలంగాణ ప్రజలు వారి ఆశలను అడియాసలు చేస్తారని పేర్కొంటున్నారు. బీజేపీకు డిపాజిట్లు కూడా రావని, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఎద్దేవా చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకు పోటీ చేయడానికి అభ్యర్థులే కొన్ని నియోజకవర్గాల్లో కరువయ్యారని విమర్శిస్తున్నారు. ట్విట్టర్ల వేదికగా మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు చేసుకుంటున్నారు. ఆదివారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి నివేదిక బహిరంగ సభలో రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ప్రగతి నివేదిక సభ ఎన్నికల సభగా మారిందని, అధికార పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రులు కోరారు. ప్రతిపక్షాలపై కేటీఆర్ దుమ్మెత్తి పోశారు. విమర్శలు, ప్రతి విమర్శలు బహిరంగ సభలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలతో తెలంగాణ మొత్తం ఎన్నికల హీటెక్కింది. మరోవైపు అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ నెల 3 నుండి సెంట్రల్ ఈసీ టీం రాష్ట్రంలో పర్యటించనున్నది. ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాలో కలెక్టర్‌లు తల మునకలై ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఎన్నికలు ఎప్పుడు జరిగినా జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్‌లు ఇప్పటికే ప్రకటించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రెండవ దఫాలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు

**-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండవ దఫాలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందజేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ మోతె రోడ్డు బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కెటిఆర్ సభను విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు,ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.అర్హులైన ఇల్లురాని వారికి మళ్లీ అవకాశం కల్పిస్తామని అన్నారు.3722 డబుల బెడ్‌రూం ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.520 ఇండ్లకు నీటి సౌకర్యం సైతం ఇవ్వడం జరిగిందని అన్నారు. మిగిలిన ఇండ్లకు సౌకర్యాలు 30 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు.వారం రోజుల్లో లబ్దిదారులు కేటగిరి 1 ప్రకారం ఆధార్,ప్రొసిడింగ్స్ పత్రాలు సమర్పించి కరెంటు కనెక్షన్ తీసుకోవచ్చని అన్నారు.డబుల్‌బెడ్ రూం ఇండ్లు జగిత్యాల పట్టణానికి చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజికి మంత్రి హామీ ఇవ్వడం పట్ల జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఎస్ఎన్‌డిపి ప్రోగ్రాంలో భాగంగా డ్రైనేజి సమస్యలకు శాశ్వత పరిష్కారమని అన్నారు.రైతులకు ఇబ్బంది లేకుండా నష్టం కలగకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని అన్నారు.మెగా రైస్ మిల్లుల్లో భాగంగా కెటిఆర్‌ని కోరగానే జగిత్యాలకు మెగా రైస్ మిల్లు,కూల్‌డ్రింక్ ఫ్యాక్టరీ మంజూరుకు హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు.కొంతమందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పొందిన వారు డబుల్‌బెడ్‌రూంలో టెక్నికల్ సమస్యతో అర్హత పొందలేదని,అలాంటి వారికి అర్హులు అయ్యే విధంగా మంత్రిని కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు చాంద్‌పాషా,జుంబర్తి రాజ్‌కుమార్,కూతురు రాజేష్,నాయకులు క్యాదాసు నాగయ్య, పురుషోత్తం రావు,రిజ్వాన్,మతిన్,ఆరుముల్ల పవన్,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపుకు మహిళలు, యువత ఓట్లే కీలకం

**-ఏఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్‌తిలక్**

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ నియోజకవర్గంలో మహిళలు, యువత ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వారి ఓట్లు కీలకమని ఏఐసిసి కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ క్రిస్టోఫర్‌తిలక్ అన్నారు. బుధవారం మానకొండూర్ మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలోని ఓఫంక్షన్‌హాల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోపర్‌తిలక్, డిసిసి అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టోఫర్ మాట్లాడుతూ మానకొండూర్‌లో కాంగ్రెస్ పార్టీ మానకొండూర్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు గడపగడప కార్యక్రమంలో భాగంగా ఒక్కరోజు 60కుటుం బాలను కలుస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఓప్రణాళికతో గడపగడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తే రాబోయేరోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ గడపగడప కార్యక్రమంతోనే కర్ణాటకలో గెలుపొందామన్నారు. అక్కడ ప్రజలకు పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ గడపగడపకు వెళితే గెలుపు మనతే అన్నారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీలేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన అనంతరమే ఇచ్చిన హామీలను నెరవేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ మాటలను ఎవరు నమ్మవద్దని అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారీ, ఎస్ఎల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళపల్లి సంపత్‌గౌడ్, చలిగంటి సంపత్, గసిగంటి సంపత్, మండల మహిళ అధ్యక్షురాలు దేవేంద్ర, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు..

కమలాపూర్, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరిన బిజెపి నాయకులు, కార్యకర్తలు. కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన కొలిపాక రాకేష్, ఇంద్రారెడ్డి మరికొంత మంది బిజెపి పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, వంగపల్లి గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఖోఖో పోటీలు ప్రారంభం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రం లోని స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో బుధవారం ఉమ్మడి జిల్లా ఖోఖో పోటీలు ప్రారం భంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై మాట్లా డుతూ ప్రతి ఒక్కరు సమయం కేటా యించి ప్రతిరోజు గ్రౌండ్‌కు వచ్చి క్రీడలో ప్రతి ఒక్కరూ పాల్గొని శరీరకంగా మానసిక,ఉల్లాసంగా,ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏలేటి మమత-నరసింహారెడ్డి,జెడ్పిటిసి పి.ప్రశాంతి,మండల వైస్ ఎంపిపి ప్రసాద్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పి.కృష్ణారావు, బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్, నాయకులు,వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ విగ్రహం అందిస్తానని మంత్రి అభయం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు బుధవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ సార్ విగ్రహం కావాలని ఆయనకు విన్నవించారు.విగ్రహం బహుకరించడానికి ముందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర సాంఘీక శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఎండ ˇపల్లి మండల యావత్ విశ్వబ్రాహ్మణులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సీపెల్లి శంకర్,ప్రధాన కార్యదర్శి మడుప మనోహర్,కోశాధికారి నాగసముద్రాల శ్రీనివాస్,ఉపాద్యాక్షులు మడుప రవి,ప్రచార కార్యదర్శి ఆవుల జయం తోపాటు కొత్తపేట అధ్యక్షులు పాలోజి శ్రీనివాస్,గుల్లకోట అధ్యక్షుడు సింహరాజు,లక్ష్మణాచారి,గొడిశెలపేట అధ్యక్షులు గొల్లపల్లి సతీష్, రాజారాంపెల్లి అధ్యక్షులు మడుప సత్యనారాయణ,గ్రామస్థాయి సంఘాల పాలకమండలి నేతలు,మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సాధికారతతోనే సమస్యల పరిష్కారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బాలింతలు,యువతులు,మహిళలు సాధికారతను సాధించడం ద్వారానే తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కో.అశ్విని పేర్కొన్నారు.మహిళా సాధికారిత కేంద్రం బా ధ్యులు కె.గౌతమి, ఎం.హేమశ్రీ,కళాశాల ప్రిన్సిపల్, ఆలియా మక్సుద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతిరెడ్డి,అధ్యాపకులు మాధవి, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సిలిండర్ పై అధిక ధరలు వసూలు చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

గ్యాస్ సిలిండర్ పై అధిక ధరలు వసూలు చేస్తున్న వీణవంక మండల హెచ్‌పి గ్యాస్ డీలర్ పై చర్యలు తీసుకోవాలని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మ్యాక సమ్మయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 4న నాతో పాటు గ్రామానికి చెందిన 4గురు వ్యక్తులు పోతిరెడ్డిపల్లిలో కొంత మంది 14 కిలోల గ్యాస్ సిలిండర్ ను కొనుగోలు చేయగా డెలివరి బాయ్ మహేష్ ఒక్కొక్కరి దగ్గర వేయి రూపాయలు తీసుకోవాల్సి ఉండగా 1200 తీసుకోగా ఇదేమిటని ప్రశ్నించగా మీ ఖాతాలో డబ్బులు పడతాయని నమ్మ పలికి వెళ్ళి పోయాడన్నారు. వారం రోజులు గడిచిన డబ్బులు జమ కాక పోవడంతో ఖంగు తిన్న మేము హెచ్‌పి గ్యాస్ రిజనల్ మేనేజర్ తో పాటు తహశీల్ధార్ కు ఫిర్యాదు చేసిన డబ్బులు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు వసూలు పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. దీనిపై హెచ్‌పి గ్యాస్ నిర్వాహకురాలు ను వివరణ కోరగా డబ్బులు వాపస్ చేసినట్లు తెలిపారు.

# ఉపాధిపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని 30 గ్రామ పంచాయతీలో ఆగస్టు 2021 నుండి 2023 మార్చి 31 వరకు జరిగిన సుమారు 9 కోట్ల 67 లక్షల రూపాయల విలువైన ఉపాధి హామీ పనులపై సామాజిక స్థానిక బృందం సభ్యులు స్వీకరించిన సమాచారం మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పల్లికొండ నరేష్ అధ్యక్షతన మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో బహిరంగంగా ప్రజావేదిక నిర్వహించారు.ఈ పనులలో మాస్టర్ల పొరపాట్లు,హాజరు వేయడంలో దిద్దుబాట్లు,క్షేత్రస్థాయిలో పనుల కొలతలలోతేడాలు వంటి అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి 39 వేల రూపాయలు జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,జెడ్పిటిసి బి.సుధారాణి,ఎపిడి శివాజీ,అంబుడ్స్ మెన్ కృష్ణరెడ్డి,ఎస్ఆర్పి తిరుపతి,ఏవివో దేవేంధర్‌రెడ్డి,క్వాలిటీ కంట్రోల్ అధికారులు,ఎంపిడివో సంజీవరావు,ఎపివో అనిల్,వివిధ గ్రామాల కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి హరిష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిల తీరు విచారకరం

**-జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి దేవసానికృష్ణ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిద్దిపేట-సికింద్రాబాద్ నూతన రైలు వర్చువల్‌గా ప్రారంభించే సమయంలో రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలు వ్యవహరించిన తీరు విచారకరమని జిల్లా బీజేపీ అధ్యక్షులు దేవసాని కృష్ణ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మంత్రి, ఎంపీల తీరును తీవ్రంగా ఖండించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రేల్వేస్టేషన్ ఆవరణలో వర్చువల్‌గా ప్రారంభించిన సమయంలో ప్రధాన మంత్రి లైవ్ వస్తున్న టీవిని మంత్రి కాలితో తన్నడం, ప్లెక్సిలలోని మోడి ఫోటోలను చింపమని కార్యకర్తలను ఎంపీ పురమాయించడ దారుణమైన చర్యగా అభివర్ణించారు. బాధ్యతగా పదవులలో ఉండి ఇలాంటీ చర్యలకు పాల్పడడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, తెలంగాణ ప్రజలకు క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

# మజీద్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ 11వ వార్డు అమీనాబాద్‌లో డిఎంఎఫ్టీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన అమీనాబాద్ మజీద్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలే లత శంకర్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,పట్టణ మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్‌ముజాహిద్,అమీనా భాద్ మజీద్‌అధ్యక్షులు రహేమ్ భాయ్,సెంట్రల్ ముస్లిం కమిటీ ఉప అధ్యక్షులు ముకీం,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు తాజోద్దిన్,నాయకులు తయ్యాబ్ అలీ,అబ్దుల్లా,గాయసొద్దిన్, జాకీర్,అమీర్,గాయాసొద్దిన్,పుర్కాన్,పిన్ను,ఫరూర్,మసద్,సోహెల్,ప్రవీణ్రావు,క్రాంతి,ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ధృవతార, అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు 96వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి చంద్రశేఖర్‌రావులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతని కోరుట్ల పశువైద్య కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాల, ఎంపిడి కార్యాలయం, ఇల్లు పేదలకు అర్బన్‌కాలనీ, మాదాపూర్ కాలనీలో సుమారు 5వేల ఇండ్లు నిర్మాణం చేశారు. కోరుట్ల నియోజకవర్గంలో రత్నాకర్‌రావు చేసిన అభివృద్ధి తప్పా మరేమి లేదన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆశా కార్యకర్తలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, రైతు నాయకుడు శేర్ నర్సారెడ్డి, నాయకులు అంది మారుతి, పోతుగంటి శంకర్‌గౌడ్, మ్యాకల నర్సయ్య, ఎంబెరి సత్యనారాయణ, అమరేందర్, నయీం, సత్యనారాయణ, వెంకటేష్, మహిపాల్‌రెడ్డి, గంగనర్సయ్య, ఖయ్యూం, వసీం, నర్సయ్య, భాజన్న, రాకేష్, ముజీబిద్, శంకర్, విజయ్, గంగాధర్, లక్ష్మీనారాయణ, రియాజ్, జబ్బార్, బారీ, నజ్జు, అజయ్, వెంకటేష్, రసూల్‌లు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి అండగా ఎస్ఎస్‌సి బ్యాచ్

రుద్రంగి, ప్రభాత వార్త:
రుద్రంగి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పీసరి భూమనందం (39) కూలి పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు అయితే గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. వారం రోజుల క్రితం మరణించారు. మృతునికి భార్య లత (36), కూతురు వైష్ణవి (18), కీర్తన (11) కలరు. వీరి దయనీయమైన పరిస్థితి చూసి చిన్ననాటి మిత్రులు ఎస్ఎస్‌సి 2000 - 2001 జడ్‌పిహెచ్‌ఎస్ బ్యాచ్ రుద్రంగి మిత్ర బృందం తన మిత్రుని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తన మిత్రుడు మాట్లాడుతూ.... భూమానందం కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని అదే విధంగా అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఈ కుటుంబానికి ఆదుకోవాలని ప్రభుత్వం, దాతలను కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తర్రె శ్రీనివాస్, మ్యాకల రాజేందర్, గడప వేణు, బైరెడ్డి నరేష్, అల్లూరి గంగారెడ్డి, పందుగ



గంగాధర్, బైరెడ్డి నరేష్, బర్కం మహేష్, లైసెట్టి గంగాధర్, కాదాస్ లక్ష్మణ్, ఎల్లాల గంగాధర్, లింగంపల్లి శంకర్, ఆకుల రవి, సిరిపురం మహేష్ పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శ్రీపతి విశ్వసాయితేజ, ఉపాధ్యక్షులు శ్రీపతి రోహిత్, కార్యదర్శిగా సేవాపతి కృష్ణ చంద్ర, కోశాధికారిగా వాడ శివవర్ధన్, ప్రచార కార్యదర్శిగా పొల్కం శిరీష్, గౌరవ సలహాదారుగా ఎండి.ఆమేర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, మణిరాజ్, హర్షిత్, ఈశ్వర్, సుమంత్, చంద్రదీప్‌లు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆశావర్కర్లు సమ్మె చేపట్టగా వారికి బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీసం రూ. 18వేలు ఫిక్స్‌డ్ వేతనం అందించాలన్నారు. పీఎఫ్, ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత 10రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వ పట్టించుకోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రి సత్యం, గాంధారీ శ్రీనివాస్, తెడ్డు మహేష్, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నూకపల్లి గ్రామస్థులకు అవకాశం కల్పించాలి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం నూకపల్లిలో నిర్మించిన జగిత్యాల అర్బన్ డబుల్ బెడ్ రూమ్ సముదాయం లో నూకపల్లి గ్రామస్థులకు అవకాశం కల్పించాలని ఉప సర్పంచ్ నులుగొండ సురేష్ కోరారు. నూకపల్లి సర్వే నెంబర్లలో నిర్మించిన ఈ సముదాయం ను మంత్రి కేటిఆర్ ప్రారంభించగా తమ గ్రామంలోని అనేక మంది నిరుపేదలైన కుటుంబాలు ఉన్నందున వారందరికి డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్లు కేటాయించాలని ఆయన కోరారు. గ్రామానికి చెందిన సుమారు 50 మందికి పైగా రైతులు తమ పంట్ల తోటలు వ్యవసాయ భూములను డబుల్ బెడ్ రూమ్ సముదాయానికి ఇచ్చినప్పటికి గ్రామంలో ఎందరో ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని వీరందరికి కొత్తగా ప్రారంభించిన సముదాయంలో ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్లు కేటాయించాలని లేని యెడల గ్రామస్థులతో పాటు ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు.

# బీసీలకు రాజ్యధికారం ఓటుతోనే సాధ్యం

-బీసీ సంక్షేమ మండలఅధ్యక్షుడు ముక్కెర సతీష్



మానకొండూర్, ప్రభాతవార్త :
బీసీలకు రాజ్యధికారం రావాలంటే ఓటుతోనే సాధ్యమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సతీష్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ వర్గ ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్లుగా మాత్రమే వాడుకున్నారని ఆరోపించారు. బీసీ గణన ప్రకారం బీసీలకు 60మందికి ఎమ్మెల్యే సీట్లు ఇవ్వమని అగ్రకుల పార్టీలను అడుక్కోవడం సిగ్గుచేటు అన్నారు. బీసీ వర్గ ప్రజల్లో చైతన్యం లేకనే కార్యకర్తలుగా వాడుకుంటున్నారని తెలిపారు. బీసీలు పోటీచేసిన నియోజకవర్గాలలో బీసీలు ఎక్కువగా ఉన్న వారు బీసీకి ఓటు వేయకుండా రెడ్డిలకు వెలమలకు ఇతర అగ్రకులాలకు ఓటు వేస్తున్నారని ఆరోపించారు.అగ్రవర్ణ పార్టీలో పదవులు చేపట్టి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. బీసీలు అభివృద్ధి చెందాలంటే మన ఓట్లు బీసీ అభ్యర్థులకే వేయాలని కోరారు.

# కోరుట్ల వార్త



# బతుకమ్మ చీరలు,కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ ఆడపడుచులు గొప్పగా జరుపుకునే బతుకమ్మ పండుగకు రాష్ట్రం ప్రభుత్వం ఉచితంగా చీరలను అందిస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు.బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బతుకమ్మ చీరలు,కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సీఎం ఎంతో కృషి చేస్తున్నారు. సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,ఎంపీడీఓ శ్రీనివాస్, అయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# జోగిన్‌పల్లిలో రత్నాకర్ రావు జయంతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జయంతిని నిర్వహించారు. ఈ మేరకు రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా మారు మాట్లాడుతూ కోరుట్ల నియోజవర్గంలో ఎనలేని సేవలు చేశారన్నారు.అయన చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, జువ్వాడి అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓటర్ అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యత, పోలింగ్ బూత్‌పై పోటో ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరిప్రియఅజయ్యగౌడ్ మాట్లాడుతూ పిల్లలకు ఎథికల్ ఓటింగ్ గురించి రాబోయే ఎలక్షన్‌లో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మద్యం, డబ్బులకు మాంసానికి, కులం, మతాలకు తలొగ్గకుండా సమర్థవంతమైన నాయకులు ఎన్నుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సకినాల రాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# 2004లోనే కాంగ్రెస్ ఉచిత విద్యుత్‌పై సంతకం

- కాంగ్రెస్‌కు వారంటీ లేనిదే తెలంగాణ ఇచ్చిందా...?
- అవకాశం ఉన్నంత మేరకు అభివృద్ధి చేశా...
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

2004లోనే కాంగ్రెస్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందని విమర్శలు చేయడం కాదని అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ ఇద్దరు తోడు దొంగలేనని మోడీ, కెసిఆర్ ఇద్దరూ ఒక్కటే నీతి నియమంలేని నాయకులు, సమయానుకూలంగా ఎవరితోనూ కలుస్తరని విమర్శించారు. గత ఎన్నికల్లో యావర్‌రోడ్డు విస్తరణ ప్రధాన అంశంగా మారిందని అన్నారు. సంబంధిత శాఖమంత్రి కావడంతో పరిష్కారం చూపిస్తారని భావిస్తే ఆ అంశమే ప్రస్తావించకపోవడం ఆశ్చర్యకరం అన్నారు. 2017లో 100 ఫీట్ల రోడ్డు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తే నాలుగు ఏళ్ల నాన్చి, అమలుకు చర్యలు తీసుకోకుండా, చట్టబద్ధంగా పరిహారం చెల్లించే దిశగా చర్యలు చేపట్టకుండ యావర్‌రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయే వారికి పరిహారం చెల్లించకుండ టిడిఆర్ తెరపైకి తీసుకువచ్చారు. యావర్‌రోడ్డును గత ఎన్నికల్లో ప్రధాన అంశం చేశారు కా పరిష్కారం కోసం రూ.100 కోట్లు ప్రకటించలేదన్నారు. నర్సింగాపూర్, అంబారిపేట, హస్నాబాద్, తిప్పన్నపేట్, తిమ్మాపూర్, మోతె గ్రామాల భూముల రైతులుతమ భూములపై హక్కులు కోల్పోయే విధంగా ఆంక్షలు విధిస్తే రైతులను చైతన్య పర్చుడం తప్పా మాస్టర్ ప్లాన్ పట్టణానికి పరిమితమై యావర్‌రోడ్డు 100 ఫీట్లు విస్తరణ చేస్తే ఎవరు వద్దంటు న్నారన్నారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా ఏ రాష్ట్రంలోనైనా జిల్లాలు ఏర్పాటు చేయడం సహజం పాలనా సౌలభ్యం కోసం జిల్లాలు ఏర్పాటు చేసి, జగిత్యాల జిల్లా ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని జగిత్యాల జిల్లాగా ఏర్పాటు చేసే అవకాశం లేదా అర్హత లేదా ప్రశ్నించారు. ములుగు, భూపాలపల్లి, అసిఫాబాద్, నారాయణపేట్ జిల్లాలుగా ఏర్పాటు చేసినప్పుడు ఒకప్పుడు జగిత్యాల సబ్ డివిజన్లో భాగంగా ఉన్న సిరిసిల్ల కన్నా జగిత్యాల ఏ విధంగా తీసిపోయిందో మంత్రి కెటిఆర్ చెప్పాలన్నారు. రాష్ట్రంలో జిల్లాగా ఏర్పాటు చేసే అన్ని వసతులు, అర్హతలు ఉన్నది మొదటిది జగిత్యాల. జగిత్యాల జిల్లాను చిన్నగా చూడటం ఏమిటని ప్రశ్నించారు. 33 జిల్లాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తుండడంలో భాగంగా జగిత్యాలకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు జెఎన్టీయూ కళాశాల మంజూరైతే జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసినామని, వ్యవసాయ కళాశాల, నిరుద్యోగ యువతకు శిక్షణకు రీజినల్ కేంద్రం, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఏర్పాటు, అవకాశం ఉన్న చోట్ల రోడ్లు, రాజీవ్ రహదారి, కరీంనగర్ బైపాస్‌రోడ్డు వేసినామని, సిరిసిల్ల పట్టణానికి బైపాస్ రోడ్డు, జగిత్యాలలో బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేశామని అన్నారు. కాలువలకు మోటార్లు పెట్టించామని చెప్పుకోవడం హాస్యాస్పదమని, తాటిపల్లి గ్రామానికి వెళ్లి రైతులను అడిగితే తెలుస్తుందని అన్నారు. మంత్రి కెటిఆర్ మాట మాట్లాడితే అంతూ పొంతూ ఉండదని ఎద్దేవా చేశారు. ఉచిత విద్యుత్ అమలు తలపెట్టినప్పుడు మంత్రి కెటిఆర్ ఎక్కడా ఉన్నావని ప్రశ్నించారు. ఉచిత విద్యుత్ ఫైల్‌పై మొదటి సంతకం చేసినామని, అప్పుడు మంత్రి కెటిఆర్ అమెరికాలో ఉన్నారని అన్నారు. 4000 మంది నిరుపేద వర్గాలను గుర్తించి, ఒక్కొక్కరికి 100 గజాలు కేటాయించి, ఇల్లు మంజూరు చేసినామని, వివిద దేశాల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయినవి పూర్తి చేయకుండా ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినప్పటికీ ఇంటి నిర్మాణ వ్యయంతో పాటు స్థల సేకరణ కూడా చేపట్టామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఒక్క గుంట భూమి సేకరించారా అని ప్రశ్నించారు. తెలంగాణపై ఆర్థికభారం పడకూడదనే కేంద్ర ప్రభుత్వం ఆర్థికభారం భరిస్తూ ఎన్టీపిసి ద్వారా 4000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పాదన చేసి తెలంగాణకు 85 శాతం కేటాయించే విధంగా పునర్విభజన చట్టంలో పేర్కొనడం తెలంగాణ రాష్ట్రం పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బిజెపి, టిఆర్ఎస్ రెండు ఒక్కటేనని లోకమంతా తెలుసని అన్నారు. 2018లో కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతిబిల్లును సిఎం కెసిఆర్ సమర్థించారు. దళితబంధు కోసం 2022-23లో రూ.17700 కోట్లు బడ్జెట్ ఆమోదం పొంది, ఎంతమందికి దళితబంధు ఇచ్చారో శ్వేతపత్రం ప్రకటించాలని అన్నారు. 2022-23లో నియోజకవర్గానికి 3000 చొప్పున ఇల్లు నిర్మిస్తామని బడ్జెట్లో రూ.12000 కోట్లు కేటాయించి ఒక్క ఇల్లు అయిన కడితే చూపెట్టాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిసిబంధు, మైనార్టీ బంధు అంటూ నాలుగేళ్ల నుండి ఎంత మందికి ఇచ్చారో ప్రకటించు వారంటి ఎవరికీ లేదు మారు లేదా నీకు లేదా అని ధ్వజమెత్తారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో నిరుపేద వ్యవసాయ కూలీలకు ఉపాధి భద్రత కల్పించామని అన్నారు. సమాచార హక్కు చట్టం ఎవరు తెచ్చారు, విద్యాహక్కు చట్టం ఎవరు తెచ్చారు అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కెసిఆర్ భుజం కలిసి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమం చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, మండలాధ్యాక్షుడు జున్ను రాజేంధర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, గుంటి జగదీశ్వర్, విసిసిఎ సెట్ కన్వీనర్ చాంద్‌పాషా, జిల్లా కాంగ్రెస్ కార్మిక విభాగం అధ్యక్షులు బొల్లి శేఖర్, వేణు, మహిపాల్, నరేష్ పాల్గొన్నారు.

## జనం కోసం పుట్టిన మహానేత మంత్రి కొప్పుల

### -ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్

వెల్గటూర్,ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తప్పా మరో ధ్యాస లేని మహా నాయ కుడు, ప్రజల కోసం పుట్టిన మహానేత రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అని వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసి, ఈ స్థలంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఎం కెసిఆర్, ఐటి, పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశ్యంతో ఏర్పాటుకు సంకల్పించగా, దీంటో కూడా రాజకీయం చేసి అడ్డుకోగా ఈ పరిశ్రమను రద్దు చేసి, ఈ స్థలంలోనే వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఇథనాల్ పరిశ్రమ రద్దు చేస్తే మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఎంపిపి కునమల్ల లక్ష్మి, జెడ్పిటిసి బి.సుధారాణి, పార్టీ అధ్యక్షులు రాంచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మూగల సత్యం, పెద్దూరి భరత్, తిరుమలచారి, బిడారి తిరుపతి, అల్లం దేవక్క, రంగు తిరుపతి, బాలసాని రవి, రాజేశ్వర్‌రెడ్డి, కొప్పుల సురేష్, బానేష్, బందెల నర్సయ్య, సంతోష్, అనిల్, వినోద్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రలో కేంద్రం కళ్లు తెరిపిస్తాం

### -ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకోకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర బిజెపి పాలకుల కళ్లు తెరిపించేందుకే మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర చేపట్టడం జరిగిందని ఎంఎస్పీ జగిత్యాల జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం అన్నారు. బుధవారం తహశీల్ చౌరస్తాలో మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్‌ను గంగారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ ఈనెల 7న జోగులాంబ-గద్వాల జిల్లా అలంపూర్ నుంచి మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టి చట్టభద్దత కల్పించాలనే డిమాండ్‌తో పల్లెలను, పట్టణాలను ఏకం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, మాదిగ సీనియర్ నాయకులు కట్ట భూమేశ్వర్, ఈరెల్లి శంకర్, గుడిసె రవి, ఎమ్మార్పిఎస్ జిల్లా కో కన్వీనర్ బలవంతులు సురేష్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ బోనగిరి కిషన్, కో ఇంచార్జి మీసాల సాయిలు, ఎంఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి అరకిల సతీష్, ధర్మపురి ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జీ దీకొండ మహేంధర్, మండలం ఇంచార్జీ రవి, బుగ్గారం మండల ఇంచార్జీ చిర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## తుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పొనుగోటి ప్రశాంతి, మండల వైస్ ఎంపిపి ప్రసాద్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూనుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఎంపిడివో, ఐకెపి ఇంచార్జీ ఎపిఎం ఓడ్నాల రాజు, పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో యువకుల చేరిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 28వ వార్డు బంజరుదొడ్డికి చెందిన 30 మంది యువకులు కడమండ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత. ఈ కార్యక్రమంలో ముద్దం శ్రీను, రాము, ఎంపిటిసి గిద్దె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

వెల్గటూర్,ప్రభాతవార్త :



ప్రతి సంవత్సరం మహిళలకు దసరా కానుకగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం లాంఛనంగా ఎంపిపి కునమల్ల లక్ష్మి, జెడ్పిటిసి బి.సుధారాణి ప్రారంభించారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలానికి 18719 బతుకమ్మ చీరులు వచ్చినట్లు ఎంపిడివో సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి కునమల్ల లక్ష్మి, జెడ్పిటిసి సుధారాణి గ్రామ పంచాయతీ సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారి నుండి చీరల పంపిణీ చేస్తారని తెలిపారు. దసరా పండుగకు పెద్దన్నగా సిఎం కెసిఆర్ పుట్టింటి సారె పంపిణీ చేస్తున్నారని వారు హర్షం వ్యక్తం చేశారు.

# ఆశీర్వదించండి ... అభివృద్ధి చేస్తా

- కాంగ్రేస్ కుట్రలకు చరమగీతం పాడకపోతే భవిష్యత్ ఉండదు
- ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో పుట్ట మధు

రామగిరి-ప్రభాతవార్త



మంథని మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత జెడ్పీచైర్మన్ పుట్ట మధు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర పదవ రోజులో భాగంగా రామగిరి మండలంలో సెంటినరీకాలనీ నుండి కల్వచర్ల,లొంక కేసారం మీదుగా కమాన్పూర్ మండలానికి చేరుకున్నారు.లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి.జాఫర్ ఆధ్వర్యంలో వేల సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,మహిళలు పెద్దఎత్తున పాల్గొని పుట్ట మధకు ఘనస్వాగతం పలికారు.మహిళలచే కోలాటం ప్రదర్శనలు,డప్పువప్పుళ్ళు,బాణసంచా పేలుస్తు డీజేసౌండ్స్ లతో పుట్ట మధు పాటలకు డ్యాన్సులు చేస్తూ అడుగడుగున మంగళహారతులతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా పుట్ట మధు ఆయా గ్రామాల ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ నాపై చూపిస్తున్న ప్రేమ,అభిమానం వెలకట్టలేనిది మీ ఆశీర్వాదం తో మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు.నేడు తలపెట్టిన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ఓట్ల కోసం కాదని తనపై ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పున్న మాయమాటలు, వాళ్ళు చేసే కుట్రలు కుతాం త్రాలు చెప్పుకునేందుకే మీదగ్గరికి వచ్చానన్నారు.ఎన్నికలు వస్తున్నా యంటే మాయమాటలతో మీ ముందుకు వస్తుంటారని నమ్మి ఓట్లేస్తే మళ్ళీ మోసపోతామని అన్నారు.50 ఏండ్లుగా అధికారంలో ఉంటూ ఆస్తులు కూడబె ట్టుకున్న కుటుంబం ఏనాడు మన బాగుకోసం ఆలోచించలేదని ఆయన విమర్శించారు. ఏండ్లకు ఏండ్లు ఆ ఒక్క కుటుంబాన్ని నమ్మి మోసపోయామని ప్రజలు గుర్తించాలన్నారు.కానీ తను 15 ఏండ్లుగా ఈ ప్రాంత ప్రజల కోసం ఆరాటపడుతున్నానని,ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు,ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు.కేవలం నాలుగేళ్ళు మాత్రమే తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే సమయం సరిపోకపోయినా ఎంతో అభివృద్ధి చేశామన్నారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలతో పాటు తన తల్లి పేరు మీద స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్,జెడ్పీటీసీ శారద,మార్కెట్ కమిటి చైర్మన్ దాసరి రాజలింగు,సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి,నాయకులు ఆరీఫ్,ఆసం తిరుపతి,కొలిపాక సత్తయ్య,దేవ రామస్వామి, మల్యాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అప్‌గ్రేడ్ పండిత పోస్టులు పండితులకే ఇవ్వాలి

- జిల్లా అధ్యక్షుడు అల్లకట్టు సత్యనారాయణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

అప్‌గ్రేడ్ పండిత పోస్టులు పండితులకే ఇవ్వాలని రాష్ట్రీయ పండిత పరిషత్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు అల్లకట్టు సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందరికి పదోన్నతి కల్పిస్తూందని అప్‌గ్రేడ్ అయిన పండిత పోస్టులు పండితులకే ఇవ్వాలని, గత 30సం.ల నుండి పండితులను పదోన్నతులు లేవని, ప్రస్తుతం గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా, ప్రభుత్వం పదోన్నతులు కల్పించాలని కోరారు. గత 25 సం.ల నుండి పండితులు అంతా హై స్కూల్‌లో ఎస్‌జిటి హోదాతో పని చేస్తున్నారాని అన్ని హై స్కూల్స్‌లోనే స్కూల్ అసిసె ంట్‌ల పని చేసే కేవలం భాష పండితులు మాత్రమే ఎస్‌జిటి హోదాతో పని చేస్తున్నారాని పండిత పోస్టులు అప్‌గ్రేడ్‌తో పాటు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించాలని ప్రభుత్వం జీఒలు తెచ్చిన అమలు కావడం లేదని ప్రభుత్వం చొరవ తీసుకుని పండితులకు, ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా స్కూల్ అసిసె ంట్ హోదా, గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల రాజేంద్ర ప్రసాద్, రాజుసాగర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, మంజుల, శిరీష, తెలుగు, హిందీ, ఉర్దూ భాష పండితులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని మున్సిపల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహంను విగ్రహ దాత మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన త్యాగం వలనే ఈరోజు పేద, మధ్య తరగతి కుటుంబాలకు, బడుగు బలహీన వర్గాలకు విద్యారంగంలో విద్యలో ఫలాలు లభిస్తున్నాయని తెలిపారు. అలాగే ఇట్టి విగ్రహంను చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తన స్వంత నిధులతో తయారు చేయించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవి, సూపరిండెంట్ సంతోష్‌లు అకాడమిక్ మానిటర్‌లో భాగంగా మల్లాపూర్ మోడల్ స్కూల్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించుటకై తగు సూచనలు అందజేసి పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తుండడం పట్ల ప్రిన్సిపాల్ ఎండి అలీమోద్దీన్‌ను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.

## డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన రాష్ట్ర పెరెంట్స్ కమిటి సభ్యుడు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర బిఎస్పి అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హుజురాబాద్ పర్యటనలో భాగంగా రాష్ట్ర పెరెంట్స్ కమిటి సభ్యుడు గోరుమంతుల సురేందర్ బుధవారం కలిసి సిర్పూర్ నుండి పోటీ చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గడప రాజు, పెరెంట్ కమిటి సభ్యులు, బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాఫనగర్‌లో రిలే నిరాహార దీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామంలో అభివృద్ధి కుంటుపడటాన్ని నిరసిస్తూ గ్రామస్తులు బుధవారం రిలేనిరాహార దీక్ష చేపట్టారు. గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించకపోవడం, మహిళా సంఘ భవనం, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేయకపోవడం విచారకరమన్నారు. గ్రామంలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మజీద్, మంగమ్మ, నమాజ్, వెంకటాద్రి చెరువులలో ఉన్న పట్టా భూములు దాదాపు 200 ఎకరాలు ముంపుకు గురయిన క్రమంలో ప్రతి చెరువుకు 3 ఫిట్లు మత్తడి దించాలన్నారు. 9వ ప్యాకేజీ కింద పనులు పూర్తయి నీళ్ల వస్తే రైతులకు మరింత ఇబ్బంది కల్గుతుందని సంబంధిత శాఖ అధికారులు దీనిపై దృష్టి కేంద్రికరించాలని కోరారు. రిలే నిరాహార దీక్షలో గ్రామస్తులు గౌరిగారి నాగరాజుగౌడ్, దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, గౌరినేని ప్రశాంత్‌రావు, చిలుక నాగరాజు, అనంత నర్సింలు, చిలుక ప్రశాంత్‌లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కమలాపూర్ బాలికల పాఠశాలకు కాంస్యం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని మౌటం సంగీత తండ్రి శ్రీనివాస్ ఈనెల 1న కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో హామర్ త్రోలో కాంస్య పతకం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి అయిన రామ్ కిషన్ రాజు తెలిపారు. వారు మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో మూడవ స్థానం సాధించి కాంస్య పతకం గెలుపొందడం మన పాఠశాలకు గర్వకారణం అన్నారు. విద్యార్థిని మౌటం సంగీతను, పిఈటి బండి కృష్ణమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ తిరుపతి రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వైనాల సుభాష్, పాఠశాల బృందం ఆర్‌యుపిపి రాష్ట్రం అధ్యక్షుడు ఎండి అబ్దుల్లా రంగనాథ్, రమేష్, సంజీవ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పందరి వాసు, నీలాదేవి, సౌందర్య, రజిత, సారయ్య, ఎఫ్ఎస్ అలీ హుస్సేన్, అలీ, రమ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహంను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహ పున:ప్రతిష్టపన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ బుధవారం విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, పట్టణ నాలుగు రజక సంఘాల అధ్యక్షులు పిప్పెర దశరథం, వన్నెల నర్సయ్య, పిప్పెర రాజేష్, పిప్పెర రాజం, వన్నెల అంజయ్య, కల్లూరి సురేష్, భూమయ్య, రజక సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో చెందగా అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ తన సొంత డబ్బులు రూ.10లను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఎల్లా అశోక్‌గౌడ్, బైన నడ్పి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మిలో అనర్హులకు పెద్దపీట...? అర్హులకు మొండిచేయి

**- గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని గ్రామస్థుల డిమాండ్**

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన కొంత మంది గృహలక్ష్మి పథకం ఎంపికలో అవకతవకలు జరిగాయని నిజమైన అర్హులకు గృహలక్ష్మి పథకం రాలేదని, అనర్హుల కు గృహలక్ష్మి పథకంలో పేర్లు వచ్చాయంటూ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామానికి 34 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇందులో నిజమైన అర్హులకు చోటు దక్కలేదని అట్టి పేర్లను రద్దు చేయాలని ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డికి కి వినతి పత్రం సమర్పిస్తూ గ్రామంలో ఇండ్లు లేని వారు గుడిసెలో ఉంటున్న వారు శిథాలావస్థకు చేరుకున్న ఇండ్లపై కవర్లు కప్పుకుని జీవిస్తున్న వారు, మా ఊర్లో ఎన్నో కుటుంబాలు ఉన్నప్పటికి వీరందరికి గృహలక్ష్మి పథకం రాకుండా ఇండ్లు ఉన్న వారికి కొంత మందికి అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కేటాయించారని, ఇప్పటికైనా 34కి మంజూరైన మొదటి విడత లిస్టును రద్దు చేసి నిజమైన అర్హులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సర్పంచ్ మేకల శిరీష ముకుంద రెడ్డిని వివరణ కోరగా గ్రామంలో ఇల్లులేని వారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలనే ఉద్దేశ్యంతో గృహలక్ష్మి పథకానికి చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎవరెవరికి ఇండ్లు ఉన్నాయో ఎవరెవరికి ఇండ్లు లేవని సర్వే చేసి పూర్తిగా ఇండ్లు లేని వారిని మొదలుకొని క్రమంగా ఇట్టి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరికి పేర్లను రాసి లిస్టును సైదాపూర్ మండల ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డికి తన ఆదేశాల మేరకు



లిస్టు పంపడం జరిగింది. మొదటి విడత లిస్ట్‌లో అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనని, అది మేము ఎంపిక చేసిన లిస్ట్ కాదని అన్నారు. ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి గృహలక్ష్మి పథకంలో చోటు కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు శ్రీనివాస్, అందాసి రఘు, నమిండ్ల రాములు, మేకల సమ్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమం కొసం కృషి చేస్తుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. బతుకమ్మ చీరలను బుధవారం కలెక్టరేట్‌లో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కార్మికుల ఉపాధి, మహిళలకు బతుకమ్మ చీరాల కానుక ప్రభుత్వం అంద జేయడం జరుగుతుందని అన్నారు. గడప గడ పకు బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను అముల చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉంటూ అశీర్వదించాలని అన్నారు. తెలంగాణ మహిళలకు ప్రభుత్వం 25 రంగులలో 25 డిజైన్లలో 525 రకాల చీరలను రూపొందించి పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి, నక్క శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ అధికారి సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ మహ్మద్ ఆయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాలలో పోటి

**-అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ రాష్ట్రఎలెక్షన్ కమిటి చైర్మన్ కటకం మృత్యుంజయం**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః




తెలంగాణలో అసెంబ్లీ ,పార్లమెంట్ స్థానాలలో పోటి చేయడం జరుగుతుందని అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎలెక్షన్ కమిటి చైర్మన్ కటకం మృత్యుంజయం తెలిపారు. పార్టీలో నాయకులు యువతకు పార్టీ కండువ కప్పి అహ్వానించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కమిటి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ పేరుతో కేసిఆర్ మోసం చేయడం జరుగుతుందని అన్నారు. బిసిబంధు, దళితబందు వంటి పథకాలను హామిల తప్ప పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. రుణమాపి అని ఎస్ఎంఎస్‌లు తప్ప మాపి కావడం లేదని అన్నారు. కేజిటు పిజి భవన నిర్మాణంలో 3 కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. కేవలం బిఆర్ఎస్ నాయకుడి కుమారుడికి మాత్రం లబ్ది కోసం భవన నిర్మాణం జరిగిందని అన్నారు. ఉన్న బిల్డింగ్‌కు పూతలు పూయడం జరిగిందని అన్నారు. సిరిసిల్ల నియెజకవర్గంలోని 9 ప్యాకేజి పనులలో నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని అన్నారు. మల్కపేట రిజర్వాయి ప్రారంభించి నీటి నర్మలకు ఎవిధంగా పంపడం జరుగుతుందని అన్నారు. మల్లన్న సాగర్ పనులు వేగవతం చేయడం జరిగిందని నర్మల ప్రాజెక్టు జీవధార ఉండే ప్రాజేక్టు లక్ష ఎకరాలకు నీటి అందించడం జరుగతుందని అన్నారు. నర్మాల ప్రాజేక్టు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాన్నాని చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమం మేకల కమలాకర్ నాయకులు తదితరలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులకు పెన్షన్ అమలు చేయాలి

**-రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దేవయ్య**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



తెలంగాణ రాష్ట్రంలోని మాజి సర్పంచులకు నెలకు 10 వేల పెన్షన్ అందజేయాలని తెలంగాణ మాజి సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య డిమాండ్ చేశారు. మాజి సర్పంచుల యుద్ధ బేరి సభను బుధవారం పట్టణంలోని సాయికృష్ణ పంక్షన్ హాల్‌లో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దేవయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామలలో ప్రజలచే ఎనుకోబడిన నాయకులుగా మాజి సర్పంచులుగా ప్రభుత్వం గౌరవించి నెలకు పించను పది వేలు ఇచ్చే విధానాన్ని వెంటనే ప్రకటించాలని అన్నారు. మాజి సర్పంచులకు హెల్త్ కార్డులు, బస్సు పాస్‌లు అందజేయాలని అన్నారు. నిరుపేద మాజి సర్పంచులకు డబుల్ బ్రెడ్ రూం అందజేయాలని అన్నారు. యంఎల్‌సి ఎన్నికలలో సర్పంచులకు ఓటు హక్కును కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో మాజి సర్పంచుల డిమాండ్‌లను అమలు చేస్తామని హామి ఇచ్చిన పార్టీకి పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణిరావు, గోపాల్, ఎర్రం మహేష్, నాలుక సత్యం, హిందు సంస్కృతిక సమితి అధ్యక్షడు పత్తిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎంపిపి రేణుకాదేవి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద బతుకమ్మ చీరలను ఎంపిపి కునారపు రేణుకాదేవి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి పాల్గొని అబ్బిడిపల్లి, లంబాడిపల్లి తండా, కొలనూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, ఎంపిడివో సత్తయ్య, పెద్దపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచులు సామ మానెమ్మ శంకర్, కొజ్జా కోమలత శ్రీనివాస్, గుగులోతు లక్ష్మి వస్త్రం నాయక్, ఉప సర్పంచులు పాకాల సంపత్ రెడ్డి, గుగులోతు నిమ్మ నాయక్, తంగెళ్ల నరసింహ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు భాను ప్రసాద్, ఆవుల శ్రీనివాస్, ఎండి. యాసిన్, వార్డు సభ్యులు, ఐకెపి సిబ్బంది, రేషన్ డీలర్లు, అంగన్‌వాడీ టీచర్స్, మహిళలు పాల్గొన్నారు.

# మంత్రి హరిష్‌రావు దిష్టి బొమ్మదగ్ధం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



తెలంగాణలో బిజెపి అదరణను బిఆర్ఎస్ మంత్రులు జిర్ణించుకోవడం లేదని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు. సిద్ధిపేట టు సికింద్రబాద్ ప్యాసింజర్ రైలును ప్రధాన మంత్రి మోడి వర్చువల్‌లో నిజామాబాద్ నుండి ప్రారంభంకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సిలో ముఖ్యమంత్రి ఫోటో లేదని వర్చువల్ ఉపయోగించే టివిని కాలితో తన్ని, మోడి చిత్రపటాని చింపినందుకు బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో మంత్రి హరిష్ రావు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ సిద్దిపేట రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సిలో సిఎం ఫోటో లేదని దొరల అహకారాని చూపించడం జరిగిందని అన్నారు. నిరసనగా పట్టణ శాఖ అధ్వర్యంలో హరిష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గూడురి భాస్కర్,నరేష్, అడెపు రవీందర్, కమలాకర్ రావు, దాసరి శ్రీనివాస్, రాజు, సదానందం, అర్జున్, శ్రీధర్, బాలకిషన్, రమేష్, గణేష్, రామకృష్ణ, మురళి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల బస్ పాస్‌ల పంపిణి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః

కేసినగర్‌లోని వికలాంగలకు బస్ పాస్‌లను హిందు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పత్తిపాక సురేష్ అందజేశారు. బుదవారం కేసినగర్‌లో 100 మంది వికలాంగులకు సురేష్ అందజేశాడు. ఈ సందర్భంగా వికలాంగులకు ప్రభుత్వం అదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి అధికారులు సారయ్య, రాంరెడ్డి, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్ని వర్గాల అభివృద్ధియే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 11వ వార్డు అమీనాబాద్‌లో డిఎంఎఫ్టీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన అమీనాబాద్ మజీద్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ గాంధీనగర్‌లో ప్రమాదాల నివారణకు 18 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది.గుట్టరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు,జమా మజీద్,ఉర్దూ ఘర్,ఖబరస్థాన్‌లకు నిధులు మంజూరు చేశామని అన్నారు.ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని,అభివృద్ధి వారి కళ్లకు కనబడుట లేదని ప్రశ్నించారు.రోడ్డు వెడల్పులో దుకాణాలు కోల్పోయిన వీధి వ్యాపారులకు సైతం షెడ్డు ఏర్పరిచి అందిస్తున్నామన్నారు.మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి జరుగుతుందని,మైనార్టీ జూనియర్ కళాశాల,గురుకుల పాఠశాల ఏర్పాటు చేశామని అన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలే లత శంకర్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,పట్టణ మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్‌ముజాహిద్,అమీనా బాద్ మజీద్‌అధ్యక్షులు రహీమ్ భాయ్,సెంట్రల్ ముస్లిం కమిటీ ఉప అధ్యక్షులు ముకీం,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు తాజోద్దీన్,నాయకులు తయ్యాబ్ అలీ,అబ్బుల్లా, గాయసోద్దీన్, జాకీర్, అమీర్, గాయాసొద్దిన్, ఫుర్కాన్, పిన్ను, ఫరూర్, మసద్, సోహెల్, ప్రవీణ్‌రావు, క్రాంతి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# డిస్మిస్ ఉద్యోగులకు సువర్ణ అవకాశం

- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో గైర్హాజరు కారణంగా తొలగింపునకు గురైన ఉద్యోగులకు తిరిగి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తూ మంగళవారం రాత్రి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి 2022 డిసెంబర్ 31 మధ్యలో తొలగింపునకు గురైన ఉద్యోగులకు ఈ అవకాశం వర్తించనుందని తెలిపారు. కార్మికులు చివరగా పని చేసిన గనుల, కార్యాలయాల వద్ద వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాల్సిందిగా, ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని జిఎం తెలిపారు. ఆర్జీ 2 ఏరియాలో ఎవరైనా గైర్హాజరు కారణంగా తొలగింపునకు గురైన ఉద్యోగులు, వారు పని చేసిన గనుల వద్ద పర్సనల్ విభాగం అధికారులను కలవాలని ఆయన తెలిపారు.

# దండుగన్న వ్యవసాయం నేడు పండుగలా మారింది

- రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఏనలేని కృషి - నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు
- వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రమాణస్వీకారం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** దుండుగన్న వ్యవసాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేడు పండుగలా మార్చారని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా కొలువుధీరిన వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రమాణ స్వీకారమహోత్సవానికి కొండూరి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా కొత్తింటి హన్మంతరెడ్డి, ఉపాధ్యక్షులు గోగు లింగంయాదవ్‌లతో పాటు పాలకవర్గ కమిటీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నాస్కాబ్ ఛైర్మన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయానికి పెద్దపీట వేసి అన్ని రంగాల్లో రైతు సంక్షేమానికి కృషి సల్పుతున్నట్లు వెల్లడించారు. దేశ వ్యాప్తంగా కరువు ఉన్నా తెలంగాణలో మాత్రం ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండుకుండలను తలపిస్తున్నాయన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఒక కోటి 30లక్షల ఎకరాల సాగౌందన్నారు, తొమ్మిది సంవత్స రాలలో రాష్ట్రంలో అదనంగా కోటి ఎకరాలు సాగులోని వచ్చినట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా రైతులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. రైతుల మేలు కోసం రైతుబంధు, రైతు బీమా, రైతుల పంట రుణాలు మాఫీ, ఉచిత విద్యుత్‌లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్తశుద్ధి, పక్కా కార్యచరణ మూలంగా ఎక్కువ మంది రైతులు వ్యవసాయానికి మొగ్గుచూపుతున్నట్లు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమంలో టెక్స్‌టైల్ కార్పోరేషన్ ఛైర్మన్ గుడూరి ప్రవీణ్, జిల్లా రైతుబంధు ఛైర్మన్ గడ్డం నర్సయ్య, ఎంపీపీ వంగ కరుణ, గ్రామ సర్పంచ్ కటకం శ్రీదర్, సెస్ డైరెక్టర్ గొరెనేని నారాయణరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ నాయకులు వెంకటస్వామిగౌడ్, వెంకట్ యాదవ్, రాజేందర్‌లతో పాటు ఎఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని నర్మాల గ్రామంలో 25లక్షల వ్యయంతో గ్రంధాలయ భవన నిర్మాణం, గోరంటాల గ్రామంలో రైస్‌మిల్ భవన నిర్మాణాలకు కొండూరు రవీందర్‌రావు భూమిపూజ చేశారు. వివిధ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

- పి.వి. జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్.
- బిఆర్ఎస్‌కు రాజీనామా.. బిఎస్పీలో 500ల మంది చేరిక



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యాకులైన ఎస్సి, ఎస్టీ, మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ గ్రామ స్థాయి నుండి, రాష్ట్ర స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నదని, రేపు జరగబోయే రాష్ట్ర సాధారణ శాసనసభ ఎన్నికల్లో బహుజన సమాజ్‌వాద్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని బిఎస్పీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బిఎస్పీ నియోజకవర్గ చేరికల విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన ఎంపిటిసి వాసాల నిరోషా, ఆమె భర్త బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాసాల రామస్వామితో పాటు మరో ఐదువందల మంది వివిధ మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, బిఎస్పీ పార్టీలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా కండువాలు కప్పి పార్టీలో చేరారు. అంబేద్కర్ సంఘాల నాయకునిగా, దళితబంధు పథకం అమలులో డైరెక్టర్‌గా ఉన్న రామస్వామి బిఎస్పీ పార్టీలో చేరడం, ఆ పార్టీకి మరింత బలం చేకూరినట్లు అయింది. ఆశేశంగా తరలివచ్చిన బహుజనులను ఉద్దేశించి రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రగతిభవన్‌లో కూర్చోని, చీకటి కోణంలో ఎంపిపిలకు, జెడ్పిటిసిలకు, గ్రామ సర్పంచులకు చురుకైన నాయకులకు ఎలా గాలం వేయాలో.. పావులు కదుపుతున్నదని, ఇక వారి ఆటలు సాగావని ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని బహుజన ఓట్లకు గాలం వేస్తూ, కల్లబొల్లి హామీలతో అధికారం చేజిక్కించుకోవడానికి కుట్రలు పొందుతున్నారని, బహుజన సమాజం వారిని తిప్పికొట్టే రోజు కొరకు ఎదురుచూస్తున్నాయని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న మహారాష్ట్రలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, సర్కార్ దవఖానాలలో పసిపిల్లలకు మందులు లేక, సకాలంలో వైద్యం అందక పిల్లలు చనిపోతున్నారని అలాంటి అసమర్థత బిజెపి పార్టీ తెలంగాణలో బహుజనులను ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. బిఎస్పీ పార్టీలో అధిక సంఖ్యలో హాజరుకావడానికి అన్ని కులాల వారు, అన్ని మతాల వారు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. బిఎస్పీ పార్టీలో చేరిన వారిపై హుజూరాబాద్ ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నేత పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించిన, అరచకాలకు పాల్పడ్డ బహుజన సమాజం ఆగ్రహానికి గురికాక తప్పదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. బిఎస్పీలో ఎంపిటిసి నిరోషాకు, రామస్వామికి, ఆయన అనుచర వర్గానికి సముచిత స్థానం కల్పిస్తామని, వారికి అండగా నిలుస్తామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభయం ఇచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజల మనోభావాలకు అనుగుణంగా పి.వి. నర్సింహారావు జిల్లా ఏర్పాటుకు తమ పార్టీ కట్టుబడి ఉన్నదని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర నాయకురాలు ఆకినపల్లి శిరీష, జిల్లా నాయకులు బంధ సదానందం, జన్ను స్వరూప, మారేపల్లి మొగిలయ్య, దొడ్డె సమ్మయ్యతో పాటు వెయ్యి మందికి పైగా ఈ సభకు హాజరైయ్యారు.



# ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**తిమ్మాపూర్ ప్రభాతవార్త:** రాష్ట్ర సాంస్కృతి సారధి ఛైర్మన్ ,మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. మహ్మదాపూర్, మహాత్మనగర్‌లోని, పోరండ్ల,తిమ్మాపూర్, మల్లాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు ,శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా తమ గ్రామాల ప్రజలు బారీ బైక్ ర్యాలీతో పాటు బతుకమ్మలు,కోలాటం,డప్పు చప్పుళ్లతో,పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. మేమంతా మీవెంటే అంటూ నినాదాలు చేస్తూ రసమయి గారికి తమ సంపూర్ణ మద్దతు పలికారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించి గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు.

# సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సకాలంలో సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సిఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో ఖరీఫ్ 2022 -23నకు సంబంధించి సిఎంఆర్ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకోని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి, లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లర్లు సైతం నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మిల్లర్లు తిరుపతి రెడ్డి, అశోక్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో

# ఓటర్లు 4,58,958 మంది

- రెండు నియోజవర్గాల్లో మహిళా ఓటర్లదే అధిక్యం
- తుది జాబితను విడుదల చేసిన అడిషనల్ కలెక్టర్ భీమ్యానాయక్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తుది జాబిత ప్రచురించినట్లు అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో 2,40798, వేములవాడ నియోజకవర్గంలో 2,18160 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. రెండు నియోజ వర్గాల్లో 158 సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ ఓటరు జాబిత కలెక్టరేట్ ,రెవెన్యూ డివిజనల్ ,తహస్సీలార్ కార్యాలయంతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపిని అందజేయస్తామని తెలిపారు. జిల్లాలో ఇంకా ఎవరైన ఓటరు జాబితో పేర్లు లేకుంటే వెంటనే నమోదు చేసుకోవాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ ముగింపు నాటికి ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు.




# అల్ఫోర్స్ మహిళ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** బుధవారం రాజశ్రీ గార్డెన్‌లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నూతనంగా జాయిన్ అయిన విద్యార్థినులకు స్వాగతం చెపుతూ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ ఇగ్నైట్-2023 అనే పేరుతో స్వాగతోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిధిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, విశిష్ఠ అతిధిగా ఘన్‌శ్యామ్ ఓజా విచ్చేసారు. ముఖ్యఅతిధి ప్రఫుల్ దేశాయ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. డిగ్రీ విద్యకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థినులు ఇట్టి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ సభ కార్యక్రమాల తదుపరి విద్యార్థినులు ప్రదర్శించిన డాన్సులతో, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సంబరాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో చిట్టి బతుకమ్మ ఉత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** వేడుకగా అట్టహసంగా అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవా ప్రకృతి పులకరించే, ఆరాదించే పండుగ బతుకమ్మ పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వైభవోపేతంగా పండుగ వాతవర్ణాన్ని మైమరిపించే విధంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ చిట్టి బతుకమ్మ ఉత్సవ వేడుకలను ముఖ్యఅతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా పాఠశాల ప్రాంగణంలో జ్యోతిప్రజ్వలన చేసి శ్రీ దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని, ఉత్తమంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం పాఠశాలలో బతుకమ్మ విశిష్టతను తెలియజేయడానికై, ఉత్సాహాన్ని రెట్టింపు చేయడానికై బుధవారం వేడుకగా బతుకమ్మ ఉత్సవాన్ని ముందస్తుగా నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షించాయి. ప్రత్యేకంగా ప్రాంగణంలో నిర్వహించినటువంటి దసరా మహోత్సవ సంభరం



అంభరానంటిందని, శమి పూజా, వాహన పూజ, ఆయుధ పూజ, రావనాసుని వధ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. అదేవిధంగా సుమారు 500 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారు చేసి, వారి ఆనందాన్ని కొలాట ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ నాటక పోటీలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న పారమిత విద్యార్థులు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** సౌత్ ఇండియా సదరణ్ డ్రామా ఫెస్టివల్ కోసం కరీంనగర్ జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో భాగంగా స్థానిక నగరంలోని మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. మంగళవారం కరీంనగర్ పట్టణంలోని ఫిలిమ్ భవన్ వేదికగా సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో నిజ జీవితంలో చిరుదాన్యాల అవశ్యకతను చక్కని అభినయ రూపంలో కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాల విద్యార్థులచే నాటక ప్రదర్శనలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 19 బృందాలు పాల్గొనగా, పారమిత పాఠశాల ప్రథమ స్థానాన్ని కైవసం కేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన ఏకైక పాఠశాల కావడం గర్వకారణం అని పారమిత పాఠశాలల చైర్మన్ కొనియాడారు. ఈ పోటీలలో గెలుపొందిన పుల్లూరి హంసిని, అడుప సాయి షణ్ముఖ్, విలాసాగరం హర్షత్, మాలి మనోహర్ కుమార్, పెంచాల చైత్రిని, అందె నాగజైత్ర, కన్నం దివ్య,





మరింగంటి శ్రీవిజ్ఞత విద్యార్థుల బృందంను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి నాటిక పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంతన, ఎస్ఓడి తిరుపతిరావు, సమన్వయకర్తలు గైడ్ టీచర్స్ డైరెక్టర్ బాలస్వాతి, స్క్రిప్ట్ రచయిత మహేష్, డ్యాన్స్ మాస్టర్ మధుకర్, చిత్రకారుడు మోహన్, చిరంజీవి ఉపాధ్యాయులు అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### - నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 58,66,500 విలువ గల 148 లబ్ధిదారులకు చెక్కులను మీసేవా కార్యాలయంలో బుధవారం మంత్రి గంగుల కమలాకర్ బాధితులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి కింద అందించే సామాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఆపద్బందులా ఆదుకుంటుందని అన్నారు. భారాస ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదలకు ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్శేడు ఉపసర్పంచ్, సుంకిశాల సంపత్‌రావు, తుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## యశోధ హాస్పిటల్‌లో హార్ట్ రిమాడలింగ్ సర్జరీ సక్సెస్

### - డాక్టర్ సత్య శ్రీధర్ కాలే



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గుండెకు సంబంధించిన సమస్యలు ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయని యశోద హాస్పిటల్ కార్డియాక్ తొరసిక్ సర్జన్ డాక్టర్ సత్య శ్రీధర్ కాలే అన్నారు. అందుకు అనుగుణంగానే ఆధునాతన పద్ధతుల ద్వారా రాష్ట్రంలోని యశోద హాస్పిటల్స్ చికిత్స పద్ధతులను ఉపయోగించి పేషెంట్స్ ప్రాణాలను కాపాడుతున్నామని తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని యశోద హాస్పిటల్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి గతంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో అరుదైన హార్ట్(గుండె) రీ మాడలింగ్ సర్జరీ సక్సెస్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గత సంవత్సరం కరీంనగర్‌కు చెందిన 54 సంవత్సరాల మహిళ పేషెంట చెన్నూరి లతకి గుండె సమస్యతో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో అడ్మిట్ అయిందన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆమె గుండె ఆకారం మారిపోయిందని తెలిసిందని, ఈ సమస్యల చాలా అరుదుగా వస్తుంటుందని తెలిపారు. గుండె పోటు వచ్చిన అనంతరం ఇటువంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. గత సంవత్సరం హార్ట్ ఫంక్షన్ 25 శాతంకి తగ్గడంతో పాటు, గుండె ఆకారం మారడంతో లతకి హార్ట్‌రీ మాడలింగ్ సర్జరీ చేశామని తను ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా ఉందన్నారు. ఇది అరుదైన ఆపరేషన్ అని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ యశోధ హాస్పిటల్స్ సిబ్బంది, పేషెంట్ లత పాల్గొన్నారు.

## మంత్రి గంగుల మాటలు దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్టున్నాయి

### - నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మంత్రి గంగుల కమలాకర్ మాటలు దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్టున్నాయని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమిళనాడు బియ్యం అమ్మకం విషయంలో మంత్రి అనుచరుల హస్తం ఉందని, మిల్లర్లు రైతుల వద్ద ప్రైవేటుగా కొన్న వడ్లు మరాడించి అమ్ముకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదు కానీ కొంత మంది మిల్లర్లు మంత్రి గంగుల అండదండలతో ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్లను మారాడించి అమ్ముకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయని, ప్రైవేటుగా రైతుల వద్ద కొనుగోలు చేసినట్టు చెక్కుల వివరాలు బయట పెట్టాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతునే ఉన్నాయని, ఈ దందా వల్ల మంత్రి అండదండలతో కొంత మంది కోట్లకు పడగలెత్తారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో నిధులు రాలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత నిధులు వస్తున్నాయని, పదే పదే చెప్పే మంత్రికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇవ్వడం వల్లనే నిధులు వస్తున్నాయని చెప్పలేకపోతున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సమద్ నవాబ్, శ్రవణ్ నాయక్, దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లయక్, పొరండ్ల రమేష్, జీడి రమేష్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, నెల్లి నరేష్, మహమ్మద్ భారీ, సలిమొద్దిన్, అనసూయ, మామిడి సత్యనారాయణ రెడ్డి, వంగల విద్యా సాగర్, బాల బద్రి శంకర్, శేహెన్శ, అశ్రఫ్ ఖురేష్, ఇమామ్, హనీఫ్, సోహెల్, సయ్యద్ ఖలీల్, బషీర్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాడి చేతుల మీదుగా.. ప్రారంభోత్సవాల పరంపర..

**- గ్రామాల సమగ్ర అభివృద్దే కేసీఆర్ ధ్యేయం.. కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, ఆ చిత్తశుద్దితోనే గ్రామాలలో మౌళిక సదుపాయాల కోసం, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో గ్రామ పంచాయితీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రంథలయ భవనాలు, వెటర్నరి ఆసుపత్రి భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల భవనాలు, కొట్లాది రూపాయలతో హుజురాబాద్ నియోజక వర్గంలో నిర్మించడం జరిగిందని, ఇంకా కొన్ని గ్రామాలలో నూతన భవనాలను నిర్మాణం చేయవల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజు రాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం, గ్రామపంచాయితీ నూతన భవనం, గ్రంథలయ భవనం, ఇల్లందకుంట మం డల కేంద్రంలో గ్రామపంచాయితీ నూతన భవనాలను విప్ పాడి కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబోత్సవాలు గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్టం ఏర్పడ్డ నాటి నుండి ముఖ్యమంత్రి కేసిఆర్ తాగునీరు, సాగునీరు, నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు, రాష్ట్ర అభివృద్దికి నిధుల ఏర్పాటులో తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. హుజురాబాద్ నియోజక వర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలోని గ్రామాలను అబివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, నియోజకవర్గ అభివృద్దికి సరిపడే నిధులను వెయ్యికోట్లైన ముఖ్యమంత్రి ఆశీస్సులతో నియోజకవర్గానికి తీసుకువస్తానని, మాట ఇస్తున్నానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, సర్పంచులు కంకణాల శ్రీలత సురేందర్‌రెడ్డి, నిరోషా, ఎంపిటిసి అనిత వెంకట్‌తో పాటు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండల కేంద్రంలో సుమారు 20 లక్షల ఈజిఎస్ నిధులతో ఏర్పాటు చేసిన నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్సీకి గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి వార్డు సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ శిలాఫలకానికి కొబ్బరి కాయకొట్టి రిబ్బన్ కట్ చేసి నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ నాయకత్వంలో అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకై నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మూడవ సారి ముఖ్యమంత్రిగా కేసిఆర్‌ని కూర్చో బెట్టే బాధ్యత మన అందరికి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, సర్పంచ్ శ్రీలత సురేందర్ రెడ్డి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు మోటపోతుల



ఐలయ్య, దంసాని విజయ్ కుమార్, దంసాని తిరుపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, పుట్ట రాజు, టి.మొగిలి, తెడ్ల ఓదెలు, దరుగుల రాకేష్, పలువురు సర్పంచులు, ఎంపిటీసిలు పాల్గొన్నారు.

## బీరన్న గుడి కమిటీ హాల్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ పాడి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండల కేంద్రంలో గొల్ల కురుమల కుల దైవమైన బీరన్న గుడి కమిటీ హాల్‌కు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. సుమారు 15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఈ కమిటీ హాల్‌కు కురుమ సంఘ కులస్తులతో కలసి భూమి పూజి చేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం బీరన్న దేవాలయంలో స్వామి వారికి కొబ్బరి కాయ కొట్టి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, సర్పంచ్ శ్రీలత సురేందర్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు మోటపోతుల ఐలయ్య, దంసాని విజయ్ కుమార్, దంసాని తిరుపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, పుట్ట రాజు, టి.మొగిలి, తెడ్ల ఓదెలు, దరుగుల రాకేష్, పలువురు సర్పంచులు, ఎంపిటీసిలు పాల్గొన్నారు.

## స్వామినాథన్ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

**-రైతు సంఘం రాష్ట్ర నాయకులు..**

జమ్మికుంట, ప్రభాత వార్త:



హరిత విప్లవ పితామహుడు స్వామి నాథన్ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ వ్యవసాయ రంగంలో శాస్త్రీయ ఆలోచనలను తీసుకొచ్చి హరిత విప్లవాన్ని సృష్టించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్, నాయకులు సంపత్ రావు, శంకర్, కాయిత లింగారెడ్డి, సదానందం, శ్రీకాంత్, రావుల ఓదెలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ, మన ఊరు మన బడి భవనాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో పాఠశాలలకు కళ వచ్చిందని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీ వేంశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మా రెడ్డి, సర్పంచ్‌లు కొప్పెల శ్రీనివాన్, ఉప సర్పంచ్



నల్ల శ్రీనివాస్, ఎంపిటిసి రాజేష్, నాయకులు సాగర్, రమేష్, జగన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## మార్కెట్‌లో పత్తి అమ్మాలంటే.. ఆధార్ ప్రమాణీకరణ తప్పనిసరి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని అన్ని మండలాల పరిధిలో వ్యవసాయ మార్కెట్‌లలో 2023-24 వానకాలం (ఖరీఫ్) సీజన్‌లో పండించిన పత్తి పంటను రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలంటే, ప్రతి రైతు విధిగా ఆధార్ కార్డు ప్రమాణీకరణ అవసరమని, దానికి తోడు బ్యాంకు అకౌంట్‌కు లింకు చేసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి వి పద్మావతి పేర్కొన్నారు. బుధవారం జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌లో మూడు మండలాలకు సంబంధించిన వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయ అధికారులు, సిసిఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) సెంటర్ ఇంచార్జిలు, పత్తి ఖరీదుదారులు అడ్తిదారులతో మార్కెట్ అధికారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి రెడ్యా నాయక్, వ్యాపారులు, మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిపూర్ణమైన ఓటర్ లిస్టును తయారు చేయాలి

**-జమ్మికుంట తహశీల్దార్ రజిని రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తప్పులు లేని పరిపూర్ణమైన ఓటర్ లిస్టును తయారు చేయాలని జమ్మికుంట తహశీల్దార్ రజిని రెడ్డి బిఎల్‌ఓలకు సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన బిఎల్ఓ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బిఎల్ఓ లు నూతన ఓటర్ లిస్టు తయారు చేసే క్రమంలో మళ్ళీ ఏమైనా చిన్న తప్పులు, కరెక్షన్స్, ఎర్రర్స్ అలాగే మళ్లీ ఒకరి ఫోటోకి బదులు, మరోకరి ఫోటో రావడం అలాగే పోలింగ్ కేంద్రం పేరు, విఐపి, తాజా మాజీ ప్రజాప్రతినిధుల ఓట్లు ఉన్నాయా.. లేవా.. అని సరి చూసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల కోసం పరిపూర్ణమైన ఓటర్ లిస్ట్ తయారు చేయాలని తహశీల్దార్ బిఎల్ ఓలకు సూచించారు. ఈ సమావేశంలో నాయబ్ తహశీల్దార్ సమ్మయ్య, ఆర్ఐలు తిరుపతి, సంతోష్ కుమార్, ఏఎస్ఓ హైమ, కార్యాలయ సిబ్బంది ఖాజీం, ఫర్వేజ్, రాజేందర్, స్వామి, రాజు, రమేష్, నవీన్, సబితా, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**-ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వై థామస్..**

జమ్మికుంట, ప్రభాత వార్త:

5,177 వేల కోట్ల ఫీజు రియిబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు పేరుకుపోయాయని వాటి చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వై థామస్ అన్నారు. బుధవారం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో వేలాది మంది విద్యార్థులతో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్‌యుఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఎస్‌వై థామస్ ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్‌లు మాట్లాడుతూ విద్యార్థుల చదువులకు ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వలేని ప్రభుత్వం బంగారు తెలంగాణ ప్రభుత్వమా..?? అని ప్రశ్నించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తానని చెప్పి ఇంత వరకు కూడా దాని ఊసే తీయడం లేదని అన్నారు. జిల్లా కార్యదర్శులు పల్నాటి అభిలాష్, పర్వేజ్, అస్మత్, అఖిల్, సమీర్, హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు హనుమంత్ ప్రసాద్, అన్వేష్, అవినాష్, అరుణ్, అరవింద్, వంశీ, శివ, గణేష్, హర్ష, అజయ్, రాకేష్, పవన్, సందీప్, పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాలనతో విసుగు చెందిన నియోజకవర్గ ప్రజలు

**- 9 ఏళ్ల పాలనలో నియోజక వర్గంలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూం మంజూరు కాలేదు**

**- త్వరలోనే భారీ కుంభకోణం బయట పెడుతా**

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అసమర్ధ పాలనతో నియోజక వర్గ ప్రజలు విసుగు చెందారని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వేలాది మంది మహిళలతో డబుల్ బెడ్ రూంల మంజూరు కోసం మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంబి గార్డెన్ నుంచి పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయం వరకు వేలాది మంది మహిళలతో ర్యాలీగా వెళ్లి, ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై 9 ఏళ్ల పాలనలో నియోజక వర్గంలో ఏ ఒక్క గ్రామానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయలేదని దాసరిపై ఆయన మండిపడ్డారు. గత కాంగ్రెస్ పాలనలో 2004 నుంచి 2009 వరకు నియోజక వర్గంలో ఎంత మందికి ఇందిరమ్మ ఇండ్ల గురించి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు మంజూరు అయ్యిందని, కానీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు పెద్దపల్లి నియోజక వర్గంలో ఏ ఒక్కరికి ఇండ్లు మంజూరు చేసిన పాపాన పోలేదని ఆయన ఎమ్మెల్యే తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఏం అభివృద్ధి చేశావని, ఏ ముఖం పెట్టుకొని నియోజక వర్గంలో మళ్లీ ఓట్లు అడగుతావని విమర్శించారు. సిఎం కెసిఆర్ అల్లుడు హరీష్ రావు సిద్ధిపేటకు 20వేల ఇండ్లు మంజూరు చేసుకున్నారని, సిరిసిల్ల నియోజక వర్గంలో మంత్రి కెటిఆర్ 20వేల ఇండ్లు మంజూరు చేసుకున్నారని, కానీ నువ్వు మాత్రం నియోజక వర్గంలో కోట్లు విలువు చేఐసే మట్టిని దోచుకుంటున్నావని ఎమ్మెల్యే దాసరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నియోజక వర్గంలో ప్రజలు ఎంత మంది అయితే డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్నారో వారి అందరికీ ఇండ్లు మంజూరు చేసి, రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడగాలని దాసరికి ఆయన సవాల్ విసిరారు. అంతేగాకుండా కొద్ది రోజుల్లోనే ఎమ్మెల్యే దాసరి భారీ కుంభ



కోణం బయట పెడుతానని చింతకుంట విజయరమణా రావు తెలిపారు. డబుల్ బెడ్ రూం దరఖాస్తు దారులతో కలిసి వినతి పత్రంతోపాటు కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్దపల్లి నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో, పట్టణాలలో, గ్రామాలోని పేద ప్రజల నుంచి స్వీకరించిన 11వేల పైచిలుకు దరఖాస్తులను ఆర్డీఓకు అందించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, నూగిల్ల మల్లయ్య, మినుపాల ప్రకాష్ రావు, గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, భూషనవేన సురేష్ గౌడ్, కడర్ల శ్రీనివాస్, ఎండి.సర్వర్ పాషా, ధన్నాయక్ దామోదర్ రావు, ఆరె సంతోష్, వేగోళం అబయ్య గౌడ్, చిలుక సతీష్, సమ రాజేశ్వర్ రెడ్డి, గాజవేన సదయ్య, బొజ్జ శ్రీనివాస్, సాయిరి మహేందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, తాండూరి శ్రీమాన్, నెత్తెట్ల కుమార్, గంట రమేష్, చెవుల తిరుపతి, బండ శ్రీనివాస్, పన్నాల రాములు తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డులలో ఎస్‌డిఎఫ్, మున్సిపల్ జనరల్ ఫండ్, టియుఎఫ్ఐడిసి, 14 ఎఫ్ఎస్‌సి నిధుల ద్వారా 6.58 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి కౌన్సెలర్లతో కలిసి బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ నజీమిన్ సుల్తానా మోబిన్, వార్డు కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మెనేజర్ శివ ప్రసాద్, ఎఈ సతీష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలున్నారు.

## వకీలుపల్లి గని కార్మికులను కలిసిన టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గని కార్మికులను టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ బుధవారం కలిశారు. సమస్యలు, కావాల్సిన సౌకర్యాలను, హక్కులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అనేక హక్కులను సింగరేణిలో కార్మికులకు తీసుకు వచ్చిన ఘనత టిబిజికెఎస్‌దేనని అన్నారు. కోల్ ఇండియాలో సింగరేణిలో మాదిరిగా ఈ నెలలో జీతం కోల్ ఇండియాలో ఇప్పించే చేతకాని జాతీయ సంఘాలు కార్మికులకు మొండి చేయి చూపించారని అన్నారు. సింగరేణిలో 2 అదనపు పిహెచ్‌డిలు, క్వార్టర్స్‌లో కరెంట్ ఫ్రీ ఉచిత ఎసి, లాభాల వాటా, సింగరేణిలో డిపెండెంట్ జాబ్ వద్దు అనుకుంటే 25లక్షలు, తల్లిదండ్రులకు ఉచితంగా వైద్యం, మా ్యచింగ్‌గ్రాంట్, ఉద్యోగుల పిల్లలకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఇలా అనేక హక్కులను టిబిజికెఎస్ సాధించిందని, అలాంటి టిబిజికెఎస్‌ను విమర్శించే అర్హత ఈ జాతీయ సంఘాలకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్ రెడ్డి, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ ఖాసీం, ఆవుల రాములు, సిరిశెట్టి రాములు, సాదుల సంతోష్, రాకేష్, బుచ్చి రాములు, వెంకట్రావ్, అంజయ్య, మహేందర్, శ్రీనివాస్, వెంకటేష్, అశోక్, రాజేశ్వుదర్, వినోద్, రాజు, సదయ్య, రాంచంద్రా రెడ్డి తదితరులున్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

పాలకుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు అందించే చీరల కార్యక్రమం పాలకుర్తిలో బుధవారం ప్రారంభం అయ్యింది. మండలంలోని కన్నాలలో ఎంపిఓ షబ్బీర్ పాషా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఎంపిటిసి అతిఖ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పీట్ల గోపాల్, కన్నాల సింగల్ విండో వైస్ చైర్మన్ కుడికాల సురేష్, కన్నాల ఉప సర ్పంచ్ పుట్ట రంజిత్, గ్రామ శాఖ అధ్యక్షులు ఖాదర్, కార్యదర్శి బూర్ల తిరుపతి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

## నేడు ఎమ్మెల్యేచే మహిళా సంఘ భవనం ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం తక్కళ్లపల్లి మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహిళా సమాక్య సంఘం అధికారి సదానందం పేర్కొన్నారు.

## నేడు బతుకమ్మ చీరల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ కానుక చీరల పంపిణీ కార్యక్రమాన్ని చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో గురువారం ప్రారంభిస్తున్నట్లు ఎంపిడిఓ రవీందర్ తెలిపారు. జిల్లా కలెక్టర్, శాసన సభ్యుల ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఉదయం 10.30 నిమిషాలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.

## కాంగ్రెస్ అనుబందకాంగ్రెస్ అనుబంధ సంఘాల నియామకం

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నూతన కార్యవర్గాలను జిల్లా పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రకటించారు. బిసి సంఘం, అలాగే మైనారిటీ సంఘాన్ని ఆయన ప్రకటించారు. పుట్నూరుకు చెందిన వైద్య నరేష్‌ను మండల కాంగ్రెస్ పార్టీ బిసి సంఘం అధ్యక్షునిగా నియమించారు. అలాగే మైనారిటీ మండల అధ్యక్షునిగా మహ్మద్ తాజ్, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియమించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. తమను నియమించడం పట్ల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు వైద్య నరేష్‌తోపాటు మహ్మద్ తాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్ల అసెంబ్లీ బరిలో పిట్టల భూమేష్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది పిట్టల భూమేష్ ముదిరాజ్ సిరిసిల్ల నియోజక వర్గ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు. సిరిసిల్ల నియోజక వర్గంలో 40 వేల ముదిరాజ్‌ల ఓట్లు ఉండటంతో బిసి సామాజిక వర్గం నుంచి పిట్టల భూమేష్ ఎమ్మెల్యేగా పోటీ చేయుటకు ప్రణాళిక రూపొందించారు. గతంలో పిట్టల భూమేష్ వేములవాడ అసెంబ్లీ నుంచి బీఎస్పీ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. న్యాయవాద వృత్తిలో ఉన్న పిట్టల భూమేష్‌కు సిరిసిల్ల నియోజక వర్గ ప్రజలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

## ముర్మూర్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామం నుంచి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్రె చందు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతూ, గతంలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఈ సారి రాష్ట్రంలో, రామగుండంలో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంల ముక్కెర శ్రీనివాస్ గౌడ్, కో ఆర్డినేటర్ గాదె సుధాకర్, విజయేందర్, వాసుదేవరావు తదితరులున్నారు.

# ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు అందేలా చూస్తా

గంగాధర ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే చొప్పదండి నియోజక వర్గంలో ప్రజలందరికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజలు ఎందరినో ఆశీర్వదించి గెలిపించారని, తనకు అవకాశంఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆశీర్వాదాలు అందించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని 500 రూపాయలకే సిలెండర్ అందిస్తామని అన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణంతోపాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లిస్తామని అన్నారు. ఎస్.సి ఎస్‌టిలకు రిజర్వేషన్ పెంచడంతోపాటు అంబెద్కర్ అభయ హస్తం పథకం క్రింద ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహ పథకం కింద ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తామని అలాగే దళిత గిరిజనులకు ఆరు లక్షల రూపాయలు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, బుర్గు గంగన్న, చక్రపాణి, సత్యనారాయణ, రాచమల్ల భాస్కర్, ముచ్చ శంకరయ్య, బండారి నర్సయ్య, యగ్నేష్, అజయ్, రంజిత్, కుమారస్వామి, మహేష్, తోట కరుణాకర్, నాగేందర్, మహేందర్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో అంగన్‌వాడీ టీచర్ల అరెస్టు

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు బుధవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె సందర్భంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యాక్రమానికి బయలుదేరుతున్న మమ్మల్నీ అక్రమంగా అరెస్టు చేశారని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తాము కోరుతున్నామని అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వడం తో పాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ. 10 లక్షల, హెల్పర్లకు రూ. 5 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ ఇవ్వాలని, గతంలో సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి అంగన్‌వాడీ టీచర్లు



కొమిరె మంజుల, పడాల అనూష, అంబటి సరిత, పడాల కవిత, తిరుక్కోవెల శారద, గడప జ్యోతి పాల్గొన్నారు.

# బాధితుడిని ఆదుకున్న యువ చైతన్య యూత్ ఫౌండేషన్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన ముకుంద అనిల్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి గాయపడి నడవలేని స్థితిలో ఉండగా తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ సభ్యులు స్పందించారు. ఈ మేరకు బుధవారం యువ చైతన్య ఫౌండేషన్ చైర్మన్ కీసరి గణేష్ (ఆర్మీ) ఆధ్వర్యంలో బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 13వేలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గణేష్ మాట్లాడుతూ.... తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ ద్వారా వివిధ జిల్లాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, సేవా చేయాలనే తపన, ఆలోచన కలిగిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ ఆహ్వానిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విశ్వనాల భయానంద్, మ్యాదరి లవన్, దొంతరవేణి శేఖర్, కొరేపు వెంకటేష్, గడుగు ప్రశాంత్, కర్న్యాజా దేవేందర్, ఐలేని అరుణ్, బండారి దేవరాజ్, గడుగు అంజన్న, శంకర్, ముకుంద్, సంతోష్ పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 56.78 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో 12 హుండీలలో భక్తులు వేసిన నగదు, కానుకలు 26 రోజుల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా నగదు రూ. 56 లక్షల 78 వేల 169 ఆదాయం రాగా, మిశ్రమ బంగారం 14 గ్రాములు, వెండి ఒక కిలో 700 గ్రాములు, విదేశీ కరెన్సీ 15 నోట్లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి టంకశాల వెంకటేష్ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కరీంనగర్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్ తో పాటు సహాయ ఈవో శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు ఆలయ సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ, సునీల్, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో వాహనాల తనిఖీ

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు తప్పకుండా కలిగి ఉండాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# యువత క్రీడాలలో రాణించాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :



యువత క్రీడాలలో రాణించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సీఎం కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగాణాలను ఏర్పాటు చేసిందని, యువత క్రీడాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# చొప్పదండి వార్త



# యంగ్ బాయ్ యూత్ క్లబ్ సభ్యుల ఔదర్యం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని యంగ్‌బాయ్ యూత్ క్లబ్ సభ్యులు రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలోకి వెళ్లిన కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ మేరకు పట్టణానికి చెందిన ఐతరవేణి గట్టయ్య కూలి పనికోసం కరీంనగర్ వెళ్లి వస్తుండగా మోటార్ సైకిల్‌పై నుండి పడి తలకు తీవ్ర గాయాలు కావడంతో కోమాలోకి వెళ్లాడు. అతనిని చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ ముందుకు వచ్చి క్లబ్ అధ్యక్షులు మహ్మద్ జహీరోద్దిన్ 8500 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సంజీవ్, విశ్వమోహన్, చందన్‌కుమార్, ఖాజా అలీ, జిట్ట కుమార్, ప్రవీణ్, జె. శేఖర్, శ్యాం, లక్ష్మణ్, బి. శేఖర్, రమేష్, షాబీర్, మోహన్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలకు కిట్ల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని నిర్మించిన క్రీడా ప్రాంగణాలకు క్రీడా కిట్లను పంపిణి చేశారు. ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్మించిన క్రీడా ప్రాంగాణాలకు సంబంధించిన క్రికెట్ వాలీబాల్, టిషర్ట్స్, డంబెల్స్ కిట్లను తెలంగాణ క్రీడా ప్రాంగాణం గల వార్డుల వారిగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు, పట్టణ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ మాదూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మహేశుని సంధ్య మల్లేశం, చేపూరి హేమ సత్యనారాయణ, బిజిలి అనిత,రాజన్నల ప్రణీత, కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్రభారతి, దండెజమున క్రిష్ణ, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి సేవకు హనుమాన్ సాయి భక్త మండలి

చొప్పదండి ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానం మేరకు హనుమాన్ సాయి భక్త భజన మండలి తిరుపతికి తరలివెళ్లారు. శుక్రవారం రోజున నిర్వహించే అఖండ హరినామ సంకీర్తన చేయడానికి చొప్పదండి లోని హనుమాన్ సాయి భజన మండలి బృందం సభ్యులు పిట్టల రఘుమోహన్, పూదరి నారాయణ, పూదరి లక్ష్మయ్య, పూదరి రాములు, గాజుల రాజ్‌కుమార్, దండె కొమురయ్య, మంచికట్ల విఠల్, చిలుకునూరి లక్ష్మీరాజం, దూస రాము, తదితరులు తరలివెళ్లారు. పట్టణంలోని సాయిబాబా మందిరంలో ఆశీర్వాచనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దండె లింగన్న, పెరుమండ్ల గంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృత్తంగా ప్రచారం చేస్తూ, అదే సమయంలో ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే సోషల్ మీడియా వారియర్స్ ప్రధాన కర్తవ్యమని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అన్నారు. బుధవారం వేలమువాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ స్థాయి సోషల్ మీడియా వారియర్స్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చల్మెడ మాట్లాడుతూ దేశంలో 60 ఏళ్ల కాలంలో ఏ ప్రభుత్వాలు సాధించలేని అభివృద్ధిని, కేవలం రాష్ట్రం సాధించుకున్న పదేళ్లలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిందని అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ



పథకాలను, చేపడుతున్న అభివృద్ధి పనులను సోషల్ మీడియా వేదికగా నిత్యం ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పార్టీ కొరకు పని చేసే ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో గుర్తింపు, గౌరవం, మర్యాదలు తప్పనిసరిగా లభిస్తాయని అన్నారు. మరికొద్ది రోజుల్లో జరుగనున్న ఎమ్మెల్యే ఎన్నికల నేపథ్యంలో ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న తన గెలుపు కోసం సోషల్ మీడియా వారియర్స్ 60 రోజులు కష్టపడి పని చేస్తే 60 నెలలు తాను వారి కోసం కష్టపడతానని, వారి సమస్యల్లో పాల్పంచుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను, విబేధాలను, విద్వేషాలను పక్కన పెట్టి, పార్టీ కోసం పని చేసి తన గెలుపు కొరకు కృషి చేస్తే, మిమ్మల్ని కడుపులో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నాది అంటూ సోషల్ మీడియా వారియర్స్‌కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సెలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, గుండెకార్ల నరేష్ పటేల్, ముష్టం జీవన్ గౌడ్, వనపట్ల సందీప్ రెడ్డి, మంద రాజేందర్, కాసర్ల అరుణ్, గంగసాని రమణారెడ్డి, పసుల అంజి, మధులతోపాటు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌ను సన్మానించిన బేధ

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులై బుధవారం హైదరాబాద్ లో ప్రమాణ స్వీకారం చేసిన బక్కి వెంకటయ్యను ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి, కమాన ్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బేద సంపత్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా ప్రమాణ సీ ్వకారం చేసిన బక్కి వెంకటయ్యకు ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి, కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బేద సంపత్ పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ బిఆర్ఎస్‌వి నాయకులు నాగరాజు తదితరులున్నారు.

# సింగరేణికి పూర్వ వైభవం సాధించే దిశగా కృషి

– సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ కేంద్ర కార్యవర్గ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణికి పూర్వ వైభవం సాధించే దిశగా కృషి చేస్తామని బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు, కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని విశ్వహిందూ పరిషత్ భవన్‌లో బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ కేంద్ర కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ సెంట్రల్ బేర్ కమీషనర్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28వ తేదీన జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్‌ను గుర్తింపు కార్మిక సంఘంగా గెలిపించాలని కోరారు. 11వ వేతన చారిత్రాత్మక ఒప్పందంలో బిఎంఎస్ పెద్దన్న పాత్ర పోషించిందని, కార్మికులకు మెరుగైన హక్కులను సాధించిందని, ఇదే తరహాలో కార్మికులు మరిన్ని హక్కులను పొందాలంటే



అది కేవలం బిఎంఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘంతోనే సాధ్యమని అన్నారు. అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులటి రాజారెడ్డి,సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ యాదగిరి సత్_య్య, ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్ కుమార్, నాయకులు పేరం రమేష్, పొన్నమనేని వేణుగోపాల్ రావు, వై.సారంగపాణి, మాదాసి రవీందర్, గాజుల వెంకటస్వామి, అప్పాని శ్రీనివాస్, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, మారెపల్లి అంబేద్కర్‌తోపాటు తదితరులున్నారు.

## గైర్హాజరు కారణంగా డిస్మిస్‌కు గురైన కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశం

– సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో గైర్హాజరు కారణంగా డిస్మిస్ అయిన కార్మికులకు సింగరేణి యాజమాన్యం తిరిగి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 01.01.2019 నుంచి 31.12.2022 మధ్యలో తొలగింపునకు గురైన కార్మికులకు తిరగి ఉద్యోగ అవకాశం వర్తించనుందని తెలిపారు. కార్మికులు చివరగా పని చేసిన గనుల కార్యాలయాల వద్ద వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందని, ఈ నెల 31లోపు తమ గనులు, డిపార్ట్‌మెంట్‌లలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సింగరేణి యాజమాన్యం కల్పిస్తున్న ఇంతటి చక్కటి అవకాశాన్ని డిస్మిస్ అయిన కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం తమ గనులకు సంబంధించిన వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో సంక్షేమాధికారిని కలిసి పూర్తి వివరాలను పొందాలని సూచించారు.

## ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

– బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి


ముత్తారం, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ మార్గ నిర్దేశకత్వంలో మంథని నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ నియోజక వర్గంలో చేపట్టిన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర నేడు ముగియనుందని ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తెలిపారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా మంథని మండల కేంద్రంలో నేడు గురువారం రోజున సభను చేపట్టనున్నారని ఆయన తెలిపారు. ముత్తారం మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండలంలోని వివిధ హోదాల్లో గల యువత, మహిళా, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ముత్తారంలో మహిళలకు దసరా చీరల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన దసరా చీరలను ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ చేతుల మీదుగా బుధవారం మహిళలకు అందజేశారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళందరికీ చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీవో బైరి వేణు మాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్ తదితరులున్నారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు కొంకటిని సన్మానించిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుగా ఇటీవల రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో బుధవారం ఆయన ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులుగా నియమితులైన ప్రమాణ స్వీకారం చేసిన రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్‌ను కలిసిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.


తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్‌గా నియమితులైన రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ బుధవారం హైదరాబాద్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, నాయకులు గంగ శ్రీనివాస్, బోయిని రాజశేఖర్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.



# ఓదెలలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఓట్ల ఫైనల్ జాబితా విడుదల

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని ఓదెల గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద అక్టోబర్ 4 మండల రెవెన్యూ అధికారి బి. రాజేందర్ ఓట్ల ఫైనల్ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజేందర్ మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాలలో బిఎల్ఓ ల సహాయంతో కొత్త ఓట్లు నమోదు కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లోని ఫైనల్ ఓట్ల జాబితాను పకడ్బందీగా తయారు చేయడం జరిగిందని, బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల ఓట్ల జాబితాను విడుదల చేశామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, వంగ రాయమల్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, బిఎల్ఓలు,



అంగన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉపాధ్యాయుల ముందస్తు అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఛలో హైదరాబాద్‌కు తరలివెళ్తుండగా చందుర్తి మండల అంగన్‌వాడీ ఉపాధ్యాయులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఇందిరాపార్కు వద్ద ధర్నా చేసేందుకు బయలు దేరిన ఉపాధ్యాయులను అరెస్ట్ చేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షురాలు అయేషా నస్రిన్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఉపాధ్యాయులను ప్రభుత్వం అరెస్ట్ చేస్తే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, పరిమళ, జ్యోతి, రమ, రాధిక, పద్మ, సంధ్య, మంజూల, మంగ, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సొంత పూచికత్తుపై వదిలి పెట్టారు.

## దళిత బంధు కాదు,దళారుల బంధు

### ప్రెస్‌క్లబ్‌లో గ్రామస్తుల ఆవేదన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అర్హులైన వారికి దళిత బంధు అందడం లేదని ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన పలువురు ఎస్సీలు బొమ్మక రవి, బొమ్మక చంద్రయ్య, సకినాల శ్రీనివాస్, గంధం రాంచందర్, జూపాక పద్మ, పల్లెర్ల ప్రమీల ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాజకీయ పార్టీల నాయకుల జోక్యంతో కమీషన్లు ఇచ్చిన వారికే దళిత బంధు ఇస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి చెందిన కొందరు నాయకులు కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ సంఘటన దృష్టిలో ఉంచుకొని తగిన విచారణ జరిపి అసలైన లబ్ధిదారులకు దళిత బంధు ఇప్పించాలని కోరారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ ఓదెలు

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో బాగంగా రామగిరి మండలంలో బదవారం బతుకమ్మ చీరలను ఆయా గ్రామపంచాయతుల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేపల్లి గ్రామంలో బతుకమ్మ పండగ పురస్కరించుకోని ఆడబిడ్డ కు కానుకగా కేసిఆర్ చీరలను సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ఆద్వర్యంలో మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్, ఉప సర్పంచ్ అనిల్, గద్దల శంకర్, వేగోలపు శ్రీనివాస్. సట్ల రాజ్ కుమార్, ముప్పిడి నాగేష్, గుండ రాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 20 లక్షల చెక్కును అందజేసిన జిఎం

రామగిరి-ప్రభాతవార్త



ఆర్జీ3 ఏరియాలోని సిహెచ్‌పి నందు వెల్డర్ గా విధులు నిర్వహిస్తూ ఫిబ్రవరి నెలలో ప్రమాదవశాత్తు మృతిచెందిన బట్టి జయంత్ సతీమణిబుధవారం జిఎం కార్యాలయం నందు 20 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును ఆర్జీ3 జిఎం ఎన్.సుధాకర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య అన్నారు. బుధవారం చందుర్తి మండల కేంద్రంలో రైతు సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో రైతులు సమావేశం అయ్యారు. రైతుల సమస్యలపైన చర్చించారు. మర్రి రాజును రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చందుర్తి తహాశీల్దార్ శ్రీనివాస్‌కు వరి ధాన్యాన్ని ఆరబెట్టడానికి ప్రభుత్వం 20 ఎకరాల భూమి కేటాయించాలని ఏక గ్రీవ తీర్మాణం చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధారం నర్సయ్య, మర్రి లక్ష్మణ్, మల్లేశం తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఆశావర్కర్ల రాస్తారోకో

మల్యాల, ప్రభాత వార్త:



కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద మల్యాల మండలం కు చెందిన ఆశా వర్కర్లు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. తమ సమస్యల సాధనకై నిరవధిక సమ్మె చేపట్టిన ఆశ వర్కర్లు రోడ్డు ఎక్కి తమ నిరసనను తెలిపారు. కాగా ఆశ వర్కర్లు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం చేస్తున్న సమ్మెకు మండల బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. తమ డిమాండ్లను నెరవేరే దాకా ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆశ వర్కర్లు నినాదాలు చేశారు.

## చికిత్స పొందుతున్న మహిళకు రక్తదానం చేసిన యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:

కొడిమ్యాల మండలానికి చెందిన హారతి అనే మహిళ అనారోగ్యంతో ఆసుపత్రికి చేరగా ఆమెకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని వైద్యులు తెలుపడంతో మల్యాల మండల కేంద్రానికి చెందిన వంగ రవిచంద్ర అనే యువకుడు స్పందించి బుధవారం జగిత్యాల లో ఆసుపత్రికి వెళ్ళి రక్తదానం చేసినట్లు మల్యాల మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్రంలో 5వేల కోట్ల బడ్జెట్ తో చట్టబద్ధత తో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షులు నేరెళ్ళ భూమారెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 5న మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్ లో జరిగే జగిత్యాల జిల్లా రెడ్డి ఆత్మీయ సమ్మేళన సమావేశానికి భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని ముత్యంపేటలో రెడ్డి సంఘంలో జరిగిన కార్యక్రమంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అర్హులైన పేద రెడ్డి విద్యార్థులకు 25 లక్షల విదేశీ విద్య అందించాలని ఉపాధీ హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ప్రభుత్వం ఉద్యోగిలా ప్రతి రైతు కుటుంబానికి 5 లక్షల వరకు ఆరోగ్య భద్రత కార్డుతో పాటు వ్యవసాయ రంగానికి ప్రధాన అడ్డంకిలా మారిన కోతరుల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి పంటలను రక్షించాలని కోరుతూ ఆత్మీయ సభ లో ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుండె వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి ఉద్యోగులు గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలను పాటించాలని ఆర్జీ3 జిఎం ఎన్. సుధాకర్‌రావు అన్నారు. సెప్టెంబరు 29 న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని బుధవారం జిఎం కార్యాలయం నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అథితిగా ఆర్జీ3 జిఎం ఎన్.సుధాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, నిత్యం వ్యాయామం చేస్తూ ఆహార నియమాలను పాటించాలని సూచించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.పద్మ గుండే వ్యాదుల పై వివరాలను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి దళితబంధు గృహాలక్ష్మి పథకాలు ఇవ్వాలి

## కాకర్లపల్లి గ్రామంలో దళితుల నిరసన

మంథని రూరల్ - ప్రభాతవార్త

అర్హులైన నిరుపేద దళితులకు దళితబంధు, గృహాలక్ష్మి పథకాలు ఇవ్వాలని చాలా చోట్ల అనర్హులకు పథకాలు కేటాయించారిన ఆరోపిస్తూ మండంలోని కాకర్లపల్లి గ్రామంలోని దళిత వాడలో దళితులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామంలోని దళితులు నేటికి పేదరికంలో ఉన్నారని దళిత వాడలు గ్రామాభివృద్ధికి దూరంగా ఉన్నాయని డివిజన్ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామం అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉందన్నారు. ఇటీవల మంజూరు చేసిన దళితబంధు, గృహాలక్ష్మి పథకాల్లో లబ్ధిదారుల ఎంపికలోపూర్తిగా అవినీతి అక్రమాలు జరిగాయని కాకర్లపల్లి గ్రామానికి తక్కువ యునిట్లు కేటాయించి ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేశారనని ఆయన అవేదనవ్యక్తం చేశారు. కాకర్లపల్లి దళిత వాడలో రెండు నెలల నుండి వీధిదీపాలు దళితులు చీకట్లో మగ్గుతూన్నరని



కనీసం వీధిదీపాలు కూడ ఏర్పాటు చేయకపోవటం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మంథని వెంకటి, గట్టయ్య,శంకర్, మంథని సాగర్, మంథని సమ్మయ్య, బూడిద శంకర్, బోసెల్లి మౌనిక, రాజమ్మ, శంకరమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడు రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతే తట్టుకోలేని కాంగ్రెస్

## కమాన్‌పూర్‌లో జడ్పీ చైర్మన్ పుట్ట మధు పాదయాత్ర

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

పేదవాడు రాజకీయంగా ఆర్థిక ఎదుగుతే తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు అణిచివేయటంతో పాటు కట్టడి చేయటానికి కుట్రలు చేస్తున్నాడని జడ్పీచైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బుధవారం కమాన్‌పూర్ మండలంలోని కమాన్‌పూర్ క్రాస్‌రోడ్డు నుండి ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభమై గుండారం, పేరపల్లి, రొంపికుంట,నాగారం, శాలపల్లి, సిద్ధపల్లి, కమాన్‌పూర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవర్గాలు రాజకీయంగా ఎదుగితే వారి కురీ ్చలకే ప్రమాదమనిఎవరిని ఎదగనీయటం లేదన్నారు. తనలాంటి వారు ముందుకు వస్తే అనేక అపవాదులు వేసి అణగదొక్కుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ సామాజిక వర్గానికి న్యాయం జరుగలేదన్నారు. ఎమ్మెల్యే పదవిలో ఉన్న వ్యక్తి ప్రజా సమస్యలు పట్టించుకోవటం లేదన్నారు. మంథని నియోజకవర్గం ఏర్పాటైన నాటినుండి బిసిలకు ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేదని ఒకే సామాజిక వర్గాని అందలం ఎక్కిస్తున్నారని ఆన్నారు. కాంగ్రెస్ పార్టీ చెపే ్ప



పథకానలు న్రజలు నమ్మేపరిస్తితిలో లేరన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే ప్రజాసమస్యలపై ఏనాడు పోరాటం చేయలేదన్నారు. అ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపిపి రాచకొండ లక్ష్మి, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్,ఎంపిటిసిలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, గుడిసెల ఉమా సపంత్, సర్పంచ్‌లు నీలం సరిత శ్రీనివాస్, శంకర్‌గౌడ్, తాటికొండ శంకర్, ఇంతియాజ్ నాయకులు ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్, గడప కృష్ణమూర్తి, బాద్రపు మల్లేశ్, సంతోష్‌రెడ్డి, పిడుగు అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పేరు మార్చాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పేరు మారుస్తారంటా. జనగామ మున్సిపల్ కార్పొరేషన్ అని నూతనంగా పేరు మార్చాలని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. గురువారం అక్టోబర్ 5వ తేదీన జరుగనున్న మున్సిపల్ కౌన్సెల్ సమావేశంలో తాజాగా ఈ ప్రతిపాదనలు చర్చకు రానున్నాయి. రామగుండం నగర కార్పొరేషన్ ఆవిర్భవించక ముందు ఒక నేపథ్యం ఉంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గ్రామ పంచాయతీలు ఉండేవి. 1982వ సంవత్సరంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎనిమిది గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ రామగుండం నోటిఫైడ్ ఏరియా కమిటీగా ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే, చైర్మన్‌గా ప్రకటించిన ఒక పరిపాలన సౌలభ్యం కోసం ఒ కమిటీ ద్వారా పరిపాలన సాగింది. ఆ తరువాత 1995వ సంవత్సరంలో రామగుండం మున్సిపాలిటీగా ప్రకటించారు. ఆ తరువాత 1998వ సంవత్సరంలో మున్సిపల్ కౌన్సెల్ మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత




మున్సిపల్ గ్రేడ్ మారుతూ కార్పొరేషన్‌గా ఎదిగింది. ఈ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణికాలరీస్ సంస్థకు చెందిన బొగ్గు గనులు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్టీపీపీ పవర్ స్టేషన్లు, రామగుండం ఎరువుల కర్మాగారం, రామగుండం పోలీస్ కమీషనరేట్ ఇలా అనేక పరిశ్రమలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన భారీ పరిశ్రమలు ఉంటే మున్సిపల్ కార్పొరేషన్ పేరు మారాలని కౌన్సెల్ సమావేశంలో ఎజెండా ఖరారు చేయడం ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రామగుండం అంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పేరు ఎందుకు మారాలని అంటున్నారో ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

# ఆడపడుచులకు దసరా చీరలను పంపిణీ చేసిన జడ్పిటిసి ఎంపీపీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

తెలంగాణ ఆడపడుచులకు దసరా కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్‌లు ఆడపడుచులకు చీరలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా సద్దుల పండుగ ఎంతో ప్రతిష్టాత్మక మని ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన వలె చీరలు అందజేస్తున్నారు. ప్రతి ఆడపడుచు సద్వినియోగం చేసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ జహీద్ పాషా,స్థానిక సర్పంచ్ ఆడపు శ్రీదేవి రాజు,కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇబ్రహీం,ఉపసర్పంచ్ కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## కమాన్‌పూర్ ఇంఛార్జీ ఎంపిడివో శేషయ్యసూరి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ ఇంఛారీ ్జ ఎంపిడివో మండల పంచాయితీ అధికారి శేష య్య సూరిని నియమిస్తు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపిడివో విజ యకుమార్ సెలవుపైన వెళ్లటంతో ఇం ఛార్జీ ఎంపిడివోగా ఎంపివో శేష ్య య్యసూరిని నియమించారు. ఈ మేరకు ఆ యన బుధవారం భాద్యతలు స్వీ కరించారు.

# గడప గడపకు కాంగ్రెస్



వేములవాడ, ప్రభాతవార్త.

కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పథకాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సంగ స్వామి యాదవ్, రంగు వెంకటేష్ గౌడ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల అరెస్టు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.వారి న్యాయమైన కోరికలు ఉద్యోగ భద్రత కనీస వేతనం 26,000 పెన్షన్స్ సౌకర్యం రిటైర్మెంట్ భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం చలో హైదరబాద్ ఉండడంతో విధులు నిర్వహిస్తున్న టీచర్లను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో రాజ మణి,సునీత,సుమలత,రజిత,స్వరూప,శారధ,శ్రావణి,దేవేంద్ర,మంజులలు ఉన్నారు.

# పిట్టల ఎల్లయ్యపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమ ంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు యాదగిరి, స్వామి, కందుల రమేష్, వెంకటేష్, కనకయ్య, రాజు, లింగయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు సౌలభ్యంగా ఉండేందుకు మోడరన్ ధోబి ఘాట్లు





- ఎన్నికల వేళ తెలంగాణ వ్యతిరేక శక్తులన్నీ ఏకమయ్యాయి
- పచ్చని తెలంగాణను మళ్ళీ ఆంధ్రాలో కలిపేందుకు కుట్రలు పన్నుతున్నారు
- పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకుందాం
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** స్వయం పాలనలో కులవృత్తులకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ 34వ డివిజన్ గోదాంగడ్డలో రూ.2కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన యాంత్రికృత దోభీఘాట్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయి బ్రహ్మణులకు, రజకులకు 250 యూనిట్ల విద్యుత్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అంతే కాకుండా నిత్యం రెక్కల కష్టం చేసుకుని, బట్టలు ఉతికే రజకులకు సౌలభ్యంగా ఉండేందుకు మోడరన్ దోభీ ఘాట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. రజక బిడ్డలు యాంత్రికృత దోభీ ఘాట్‌లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక దోబీ ఘాట్‌లలో గంటకు 240 బట్టలు, రోజుకు 2500 బట్టలు ఉతికే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో దరిద్రానికి కారకులైన బీజేపీ, కాంగ్రెస్‌లు ఎన్నికల వేళ మరోసారి అవకాశం ఇవ్వాలని వస్తున్నారని, ఆ పార్టీల నాయకులు ఎన్నికలప్పుడే తప్ప, ఎప్పుడు కనిపించరని విమర్శించారు. వైఎస్ కూతురు షర్మిలమ్మకు తెలంగాణతో ఏం సంబంధం అని ఇక్కడ పాదయాత్ర చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ పేరుతో నాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పేరుతో కేవీపీ, షర్మిలమ్మలు తెలంగాణలో పాగా వేశారని, పచ్చని తెలంగాణను మళ్ళీ ఆంధ్రాలో కలిపి ఇక్కడ సంపదను దోచుకునేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ నాశనానికి కారణం ఢిల్లీ పాలకులేనని, తెలంగాణ మరోసారి వారి చేతుల్లోకి వెళితే మన భవిష్యత్ తరాల బతుకు అంధకారమవుతుందన్నారు. హ్యాట్రిక్ విజయాల కట్ట పెట్టి అసెంబ్లీకి పంపించిన మీరు మరోసారి ఆశీర్వదిస్తే కరీంనగరాన్ని రెట్టించిన ఉత్సాహంతో అభివృద్ధి చేస్తాననని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, 34, 35 డివిజన్ల కార్పొరేటర్లు షకీర అంజూమ్ బర్కత్ అలీ, చాడగొండ బుచ్చిరెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అమ్జద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీవి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు






- రానున్న 5 సంవత్సరాలలో తెలంగాణ సంక్షేమానికై పెద్దపీట
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి పార్టీవి ప్రజా వ్యతిరేక నిర్ణయాలని,రానున్న 5 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమానికై సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ షకీల్,షేక్ ఇస్మాయిల్,వడ్ల లింగయ్య,తోట మల్లయ్య,వార్డు మెంబర్ సికినికాంత నాగయ్య,అలాగే గుంజపడుగు గ్రామంలోని పస్తం కనుకయ్యతో పాటు 130 మంది తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా,గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్.అనంతరం గొల్లపల్లి మండలంలోని 77 మందికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.77 లక్షల విలువగల చెక్కులను లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని,రానున్న రోజుల్లో మూకుమ్మడిగా చేరికలు వలసల జోరు మరింత ఉదృతం అవుతుందని ఇది శుభపరిణామం అని అన్నారు.దేశంలో బిజెపి పార్టీ నిత్యావసర వస్తువుల ధరలు,పెద్దనోట్ల రద్దు,సంవత్సరానికి ఇండ్లు కట్టిస్తా అని చెప్పింది నిజం కాదా,పార్లమెంటు సమావేశాల్లో అమిత్‌షా రుణమాఫీ పథకాలకు వ్యతిరేకించింది కాదా అని ప్రశ్నించారు.60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి చేయడానికి ఎందుకు చేతులు రాలేదని, కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మాదిరిగా అభివృద్ధి చేసి,ఓటు అడగాలని,తెలంగాణ రాష్ట్ర ప్రజలను కేవలం ఓటు బ్యాంకులాగా మాత్రమే చూస్తున్నారు తప్పా అభివృద్ధి గురించి ఎందుకు ఆలోచించలేదో ప్రజలే చెప్పాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం మనసు ఉన్న ప్రభుత్వమని,దేశానికి పాఠాలు చెప్పే ప్రభుత్వం కెసిఆర్ అని,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుద్రోవ పట్టించ ప్రయత్నిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం జనాభాలో సగం మందికి ఫించన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, రానున్న 5 సంవత్సరాల్లో తెలంగాణ సంక్షేమానికి పెద్దపీట సిఎం కెసిఆర్ వేస్తున్నారన్నారు. ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్ డాక్టర్ రాజసుమన్‌రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్‌చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, యూత్ అధ్యక్షులు రవీంధర్, యూత్ కన్వీనర్ రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని పట్టించుకునే నాధుడే లేదు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని దాని పరిసర ప్రాంతాలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని మండల మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్యగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన ఆసుపత్రిని పరిసర ప్రాంతాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి వివరాలతో పాటు ఓపి వివరాలు డాక్టర్ మహేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉమ్మడి జిల్లాలోనే కాల్వశ్రీరాంపూర్ 30 పడకల ఆసుపత్రికి ప్రత్యేకమైన గుర్తింపు ఉండేదని ప్రస్తుతం బిఆర్ఎస్ పాలనలో 30 పడకల ఆసుపత్రిని ఆరు పడకల ఆసుపత్రిగా కుదించి స్థానిక ప్రజానీకానికి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు.ఆస్పత్రికి వచ్చే రోగులకు కనీసం బెడ్ల సౌకర్యం లేకపోవడం ఏంటాని ప్రశ్నించారు. ప్రభుత్వం ఒకపక్క విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయలను వెచిస్తుంటే వైద్య సదుపాయం కల్పిస్తున్న తరుణంలో ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలోనే పేరు పొందిన 30 పడకల ఆసుపత్రి ఈ స్థితికి చేరడం ఎంతో బాధాకరం అన్నారు. మండల ప్రజలు విషజ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే బెడ్లు,మందులు కనీస సౌకర్యాలు లేవని మండిపడ్డారు.టిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి ఆరు పడకల ఆసుపత్రిని రద్దుచేసి యాధావిధిగా 30 పడకల ఆసుపత్రిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, నాయకులు సబ్బని రాయమల్లు, ఎండి మునీర్,మాదాసి సతీష్,బంగారు రమేష్,పులి ఇంద్రకరణ్‌రెడ్డి, రానవేన క్రాంతి, ఆషాడపు సురేష్, పొట్యాల మొండయ్య, శివరామకృష్ణ ఉన్నారు.

## 6వ తేదిన కోరుట్లలో మంత్రి హరీష్‌రావు పర్యటన

- మంత్రిని కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సంజయ్



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలో ఈ నెల 6న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటించనున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తెలిపారు. మంత్రి హరీష్‌రావను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6శుక్రవారం పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించనున్నారన్నారు. అనంతరం స్థానిక మినీ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో పాల్గొననున్నట్లు తెలిపారు.

## సిఎం కేసిఆర్ కాళ్లు మొక్కి.. వెయ్యికోట్ల రూపాయల నిధులు తెస్తా.. విప్ కౌశిక్

- స్పోర్ట్స్ కిట్స్, చీరల పంపిణీ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలోని 108 గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కాళ్లు మొక్కైన వెయ్యికోట్ల రూపాయల నిధులు తీసుకువస్తానని, అభివృద్ధి చేసి చూపిస్తానని, ఒక్కసారి నన్ను ఆశీర్వదించి, గెలిపించండి అంటూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం రాత్రి హుజురాబాద్ పాఠశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గంలోని 138మంది యువజన సంఘాలకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసారు. రేపు రాబోయే బతుకమ్మ పండుగకు మహిళలకు పంపిన బతుకమ్మ చీరలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్‌లు హజరైయ్యారు. ఈ సందర్భంగా విప్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 10కోట్లతో మినీ స్టేడియం నిర్మాణానికి అన్ని ప్రణాళికలు సిద్దం చేసామని, హుజురాబాద్‌లో మిని కలక్టరేట్ సముదాయంతో పాటు, ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు. స్పోర్ట్స్‌లో యువతి, యువకులు ఉత్సాహంగా అన్ని రకాల క్రీడలలో రాణిస్తున్నారని అన్నారు. యువత పెడతోవ పట్టకుండా, వారికి స్పోర్ట్స్ పై ఆసక్తి కలిగించి, కిట్లు ఇవ్వడం మూలంగా మానసిక ఉల్లాసం, ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆధేశాల మేరకే యువతకు కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని మరో సిద్దిపేటగా మార్చి తీరుస్తానని, ఆయన ప్రజలకు అభయం ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అందే కోట్లాది రూపాయలు నిధులు అన్ని వర్గాల సంక్షేమానికి అందేటట్లు పథకాలు చేపడుతామన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు విసిగి వెసారి పోయారని, గ్రామ గ్రామాన మార్పు కోరుకుంటున్నారని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, హుజురాబాద్ ఎంపిపి రాణి సురేందర్‌రెడ్డి, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస్, సమ్మయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రాజేందర్ ప్రసాద్, బొంగోని వీరన్న, తిరుపతిరెడ్డి, సదానందంతో పాటు సుమారు బిఆర్ఎస్‌నేతలు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, యువకులు రెండు వేల పైచినుకు పాల్గొన్నారు.

